VISALAANDHRA VIJAYAWADA Phone No 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

7 సంపుటి] విజయవాడ • 13 ఫిబ్రవరి 1959 • శుక్రవారం [సంచిక 322

గృహనిర్మాణ సావగ్రుల
బ్లాక్ మార్కెట్

విచారణ జరిపించుతానని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

గృహనిర్మాణానికి అత్యవసరమైన ఉక్కు, సిమెంటు మొదలైన సామగ్రులు ఏ విధంగా బ్లాక్ మార్కెట్టుకు చేరుతున్నాయో విచారణ జరిపించవలసిందే నని ప్రధాని నెహ్రూ నేడు జాతీయ గృహనిర్మాణ సమితి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

విశాలాంధ్ర

ప్రభుత్వ రంగంలో మొదటి నూనె
శుద్ధి కర్మాగారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12

ప్రభుత్వరంగంలో మొదటి నూనెశుద్ధి కర్మాగారాన్ని అస్సాంలో గౌహతి-అమిన్‌గాం ప్రాంతంలో నిర్మిస్తామని కేంద్రప్రభుత్వ మనుల, నూనెశాఖామంత్రి శ్రీ కె. డి. మాలవ్యా నేడు లోక్‌సభలో చెల్లడించారు.

'సామ్యవాదవిధానంగల రాజకీయపార్టీనిర్మాణమేమాలక్ష్యం'

ప్రజాస్వామ్య కార్యకర్తల సదస్సులో డాక్టరు మర్రి చెన్నారెడ్డి అధ్యక్షోపన్యాసం

గజపతి నగరంలో 25వేల వోట్ల తేడాతో కాంగ్రెసు పరాజయం

సోషలిస్టు, కమ్యూనిస్టుపార్టీలు బలపరచిన స్వతంత్ర అభ్యర్థి విజయం

(విశాలాంధ్ర విశేషరి)

విజయనగరం, ఫిబ్రవరి 12

విశాఖజిల్లా గజపతినగరం శాసనసభ ఉపఎన్నికలో సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టు పార్టీలచే బలపరచబడిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ తాడి సన్యాసినాయుడుగారు కాంగ్రెస్ అభ్యర్థిపై 25 వేల వోట్ల మెజార్టీతో గెల్చారు.

వోట్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

నియోజకవర్గంలో మొత్తం వోట్లు 99,812.

పోలుఅయిన వోట్లు 59,220.

శ్రీ సన్యాసినాయుడు (స్వ) 40,981

శ్రీ పింఛాద్రి అప్పలనాయుడు (కాంగ్రెసు) 15,981

చెల్లని వోట్లు 2,278

స్వతంత్ర అభ్యర్థిని సోషలిస్టుపార్టీ బలపరచింది. తదుపరి కమ్యూనిస్టుపార్టీ కూడా ఈ అభ్యర్థినిని బలపరుస్తూ కాంగ్రెసు అభ్యర్థిని ఓడించవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

ముఖ్యమంత్రితో అయిదుగురు మంత్రులు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడానికిచ్చి విశ్వప్రయత్నం చేశారు కాని ముఖాముఖిగా జరిగిన ఈ పోటీలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోయాడు. (వి. వి.)

భారత దేశంలో రసాయన పరిశ్రమ పశ్చిమజర్మనీ సాయంతో

బాన్, ఫిబ్రవరి 11

పశ్చిమ జర్మనీ సహాయంతో భారత దేశంలో ఒక రసాయన కర్మాగారాన్ని నెలకొల్పే విషయమై భారత ప్రభుత్వ ప్రధాన పారిశ్రామిక సలహాదారుడైన శ్రీ నాగరాజారావుగారు ఫిబ్రవరి 23న యిక్కడికి రానున్నారు. ఈ వార్తను నేడిక్కడ భారత రాయబార కార్యాలయోద్యోగి ఒకరు తెలిపారు.

రసాయనిక పదార్థాలను ఉత్పత్తిచేసే ఈ కర్మాగార నిర్మాణానికి 10, 15 కోట్ల మార్కుల (డ్యుష్ మార్కెన్) వరకు ఖర్చు అవుతుందని అంచనా. ఈ పరిశ్రమలో పెయ్యి మందికి పనులు దొరుకుతాయి.

ఆంధ్రలో కేంద్రంచే బియ్యం సేకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10

రాష్ట్రపతిపాలనానికి బదులు కేంద్ర ప్రభుత్వమే ఆంధ్రలో బియ్యంసేకరణ చేయవలసి రావచ్చునని ఇక్కడ సూచనలనుబట్టి తెలుస్తోంది.

ఆంధ్రనుండి ఇతర ప్రాంతాలకు, ముఖ్యంగా కేరళకు ధాన్యం ఎగుమతి కాకుండా ఆపుచేసిన పక్షంలోనే రాష్ట్రపతి ప్రభుత్వం ముందు అనుకున్న ప్రకారం నాలుగు లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించ గల్గుతుందనీ, ఒకవేళ ఇతర రాష్ట్రాలవాళికి ఆంధ్ర నుండి బియ్యం కావాలంటే అట్టివారికి ప్రత్యేకానుమతి ఇవ్వవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం చెప్పినట్లుగా తెలుస్తున్నది.

దక్షిణ మండలంలో ఆంధ్ర కూడా ఉన్నది గనుక ఇప్పుడు కేరళప్రభుత్వం స్వేచ్ఛగా ఆంధ్రలో బియ్యం ఖరీదు చేయగల్గుతున్నది.

ఇటీవల దక్షిణ మండలంలోని ఆంధ్ర మైసూరు, తమిళనాడు, కేరళ రాష్ట్రాల ఆహారశాఖల మంత్రులు, కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఎ. పి. జైన్ ఢిల్లీలో సమావేశమైనప్పుడు ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ టి. ప్రకాశం రెడ్డి, మద్రాసుముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం గార్లు తమ రాష్ట్రాలలో కేరళ ప్రభుత్వం స్వేచ్ఛగా బియ్యం కొనడానికి వీలులేదంటూ వాదించారట.

ఈ విధంగా చేస్తే అసలు ఆహార మండలం సూత్రమే తారుమారు అవుతుంది గనుక కేరళ ఆంధ్రలో బియ్యం కొనుక్కోవచ్చుననీ, అదేసమయంలో ఆంధ్ర ప్రభుత్వం వాళ్లులక్షల టన్నులు సేకరించవలసిందేనని శ్రీ జైన్ అన్నారని తెలుస్తోంది.

ఆంధ్రలో కేంద్రప్రభుత్వం చేసే బియ్యం సేకరణ కేరళ కొనుగోలుకు ఏమీ అడ్డు రాదనీ, ఈ సంవత్సరం పంటలు బాగా పండటంవలన మిగులు మునుపటికంటెఎక్కువగా ఉంటుందని ఇక్కడ అంచనా వేస్తున్నారు.

వివిధ ప్రాంతాలనుండి సదస్సుకు వేయి మంది ప్రతినిధుల ఆగమనం

విజయవాడ, ఫిబ్రవరి 12

సామ్యవాద విధానమూ, కార్యక్రమమూ కల ఒక రాజకీయ పక్షాన్ని ఏర్పరచుకొనేందుకే తాము నిశ్చయించామనీ, అధికార కాంగ్రెస్ పక్షంవారి గుత్తాధికార ధోరణిని నిర్మూలించడానికి శాసనసభలోను, బయటా బలమైన ప్రతిపక్షాన్ని నిర్మించడమే తమ తక్షణ కర్తవ్యమనీ నేడిక్కడ ప్రారంభమైన ప్రదేశ్ డెమోక్రటిక్ కార్యకర్తల సదస్సుకు అధ్యక్షత వహిస్తూ కాంగ్రెస్ మాజీమంత్రి డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డిగారు అన్నారు.

విజయవాడలో జరుగుతున్న సదస్సుకు వివిధప్రాంతాలనుండి వేయిమంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీ చెన్నారెడ్డి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"ఆంధ్రదేశానికి నడిబొడ్డున ఒక ప్రధాన నగరంగా ఉంటూ, అనేక ఉద్యమాలకు, చారిత్రాత్మక నిర్ణయాలకు రంగస్థలంగా ఉంటూ, జీవంతో తొణికిసలాడే ఈ విజయవాడ నగరంలో మనం సమావేశ మ్యవుతున్నందుకు, అత్యంత ప్రధాన పరిణామమైన ఒక నిర్ణయానికి ఈ సమావేశం వేదిక అవుతున్నందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను.

సర్కార్ ఈ నగరంలోనే వాళ్లు సంవత్సరాల క్రితం ఆంధ్రలోని డెమోక్రటిక్ పార్టీల ప్రతినిధులు, నాయకులు సమావేశమై చర్చలు జరిపి చివరకు విక్కి కాంగ్రెసు పక్షంగా సమిష్టిగా పనిచేయాలనీ అంగీకారానికి వచ్చారు ఆనాడు ఆచార్యరంగాగారు ఎంతో ఉదారంతో ప్రిన్సిపుల్స్, ప్రజాపార్టీ వేషరతుగా కాంగ్రెసుతో విలీనీకరణ గావడానికి అంగీకరించారు కాని దీనినంతా సూ ప్రదేశ్ కాంగ్రెస్‌లోని శ్రీ సంజీవ రెడ్డివర్గంవారు తమ చిత్తం వచ్చినట్లు వినియోగించుకున్నారు, తమసంకుచిత స్వార్థ ప్రయోజనాలకు బలిచేశారు. జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తించారు.

చివరకు విక్కి కాంగ్రెస్ పక్షం కేవలం కాంగ్రెసు పక్షంగా మాత్రమే తయారైంది. 1956లో ఎన్నికలకు ముందు ప్రజాస్వామ్యంతో ఆడిన చెలగాటం తప్పితే మరేమీ కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే స్వీయాధికారం కోసం పర్వం అర్పణ అయిపోయాయి.

ఇక ప్రజల సంగతి చూద్దాం. రైతాంగం రోజు రోజుకు హెచ్చుతున్న పన్నులభారం క్రింద నలిగిపోతున్నారు. వారికి జరిగిన మేళ్లుకంటె పైబడిన పన్నులు ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల ప్రయోజనాలకు తిలోదకాలు యివ్వబడినాయి. వ్యవసాయ కూలీల గోడు పట్టించుకొనే దిక్కులేదు. వ్యవసాయదాయానికి ఒక కనీసజీవిత ప్రమాణం ఉండాలన్న స్పృహ్యను, హాలంలో కట్టించే పనివారి సంగతిని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అదేవిధంగా ఉపాధ్యాయులు, ఎన్. జి. వోలు, తదితరులందరి పరిస్థితులు ఎంతో అసంతృప్తికరంగా తయారయ్యాయి.

దీనితోబాటు ప్రజాజీవితం అనేక రకాలుగా కలుషితం చేయబడింది. శాసనమండలివంటి సంస్థలకు నామినేషన్లలో జరిగిన గూడు పుఠాణీలకు అంతులేదు. ఇక ఇతర ప్రజాసంఘాల పట్ల పక్షపాతం సంగతి చెప్పనే అక్కరలేదు.

కాంగ్రెస్ సంస్థ సభ్యత్వం సంగతి, ఎన్నికల సంగతి ఒక వైపైతే ప్రభుత్వ పాలనం ఇదంతా వీకి పక్ష ప్రయోజనాలకు స్వేచ్ఛాచారంగం అయిపోయింది.

ఈ కర్మకాండ అంతా ఎప్పటి కప్పుడు కాంగ్రెస్ అధిష్టానవర్గానికి నివేదించబడుతూనే ఉంది. అయినప్పటికీ, ఆ అధిష్టానవర్గంలో ఊగిసలాటకు, సందిగ్ధతకు, అనిశ్చయానికి, జాప్యానికి అంతులేకుండాపోవడంతో ఎట్టిఫలితం కలుగలేదు.

ప్రత్యేకపార్టీ అవశ్యకత

ఈ సందర్భంచేతనే, ఈ అన్ని విషయాలు దృష్టిలోవుంచుకొనే, ఎవరి సేవాభాగ్యం మాకు లభించిందో ఆ ప్రజలపట్ల మాకు గల బాధ్యతలను

(మిగతా 2 వ పేజీలో)

ఏడెన్‌లో తిరుగుబాటు

కైరో, ఫిబ్రవరి 11

ఏడెన్‌లో బ్రిటిష్ ఆధిపత్యం కింద వున్న అరబ్బు సేనలు తిరుగుబాటు చేశాయని కైరోలో దక్షిణ అరేబియా కార్యాలయంవారు గతరాత్రి ఒక ప్రకటన చేశారు.

ఏడెన్ "రక్షిత" ప్రాంతంలోని దక్షిణ అరేబియా సంస్థానాలన్నిటిని ఒక సమాఖ్యగా ఏర్పరచడానికి బ్రిటిష్ ప్రభుత్వం సాగిస్తున్న పన్నాగంపట్ల నిరసన గానే ఈసేనలు తిరుగుబాటు చేశాయని ఈ ప్రకటనలో వివరించారు ఆ ప్రాంతంలో నానాటికీ బలపడుతూవున్న అరబ్ జాతీయోద్యమానికి ఎదురొత్తుగానే బ్రిటిష్ ప్రభుత్వం ఈ పన్నాగానికి పూనుకొంది. ఈ సమాఖ్యకు ప్రారంభోత్సవం నేడే.

రష్యా-ఇరాన్ సంభాషణలు విఫలమైనట్లు వార్త

జెరూసలేం, ఫిబ్రవరి 11

సోవియట్ విదేశాంగశాఖ ప్రథమ ఉపమంత్రి వ్లాడిమార్ సిరనోవ్ నాయకత్వాన ఇరాన్ వచ్చిన సోవియట్ ప్రతినిధివర్గం నేడు తిరిగి మాస్కో వెళ్లింది.

దురాక్రమణ పన్నాగాలకు ఉద్దేశించబడ్డ బాగ్దాద్ కూటమినుండి ఇరాన్ వైదొలగవలసిందిగా సోవియట్ ప్రతినిధివర్గం చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు తెలుస్తోంది.

ఇరాన్ ప్రధాని డాక్టర్ మునా సార్ ఇక్బాల్ తమకూ, సోవియట్ ప్రతినిధివర్గానికి మధ్య జరిగిన సంభాషణల్ని గూర్చి రేపు పార్లమెంటులో "ఒక ముఖ్య ప్రసంగం." చేయనున్నారని తెలుస్తోంది

ఇరాన్ గనుక బాగ్దాద్ కూటమినుండి వైదొలగితే దానితో ఆతి సన్నిహిత ఆర్థిక సాంకేతిక ఒప్పందాన్ని, 50 సంవత్సరాలపాటు నిరాక్రమణ ఒడంబడికనూ కుదుర్చుకోవానికి సోవియట్ తన సంసిద్ధతను తెలియజేసిన సంగతి పాఠకులకు విదితమే.

డెమోక్రటిక్ పార్టీని స్థాపించాలని ప్రజాస్వామ్యకార్యకర్తలనిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 12

డెమోక్రటిక్ పార్టీ పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో కొత్త పార్టీని స్థాపించాలని నేడిక్కడ సమావేశమైన ప్రజాస్వామ్య కార్యకర్తలసదస్సు తీర్మానించింది. ఈ విషయమై సారథ్యసంఘం నిన్న తయారుచేసిన తీర్మానాన్ని శ్రీ గొతులచ్చన్నగారు ప్రతిపాదించగా శ్రీ బొమ్మకంటి సత్యనారాయణగారు బలపరచారు. తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించ బడ్డది

పార్టీ విధాన ప్రకటనను గురించి రేపటి సమావేశంలో చర్చిస్తారు.

నేటి ఉదయం కన్వెన్షన్ సమావేశానికి 18 మంది శాసనసభ్యులు 4 గురు శాసన మండలి సభ్యులు హాజరయినారు. కృష్ణాగుంటూరు జిల్లాలనుండి 6 గురు, శ్రీకాకుళంనుండి 8 గురు తెలంగాణానుండి 8 మంది శాసన సభ్యులు హాజరైనారు రాయలసీమ నుండి ఒక్కి ఓబుల్‌రెడ్డిగారు మాత్రమే హాజరయ్యారు.

శ్రీకాకుళంజిల్లా నుండి 6 గురు శాసనసభ్యులు, తాము కొత్తపార్టీలో చేరదలచామని తంతి పంపినట్లు కన్వెన్షన్ ప్రతినిధి ఒకరు చెప్పారు. తెలంగాణానుండి ఇంకో 8 గురు శాసన సభ్యులు డెమోక్రటిక్ పార్టీలో చేరడానికి తమ సమ్మతి తెలిపారు. మొత్తం 31 మంది శాసన సభ్యుల సమ్మతి యింతవరకు లభించింది.

సోషలిస్టుపార్టీతరపున శ్రీయుతులు అయినంపూడి చక్రధర్ యం. పి., గుత్తా రాజారావు యం. యల్. సి. గార్లు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సౌహార్ద ప్రతినిధులుగా కన్వెన్షన్‌లో పాల్గొన్నారు. మాజీ మంత్రి శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారుకూడా హాజరయ్యారు.

సందేశాలు

ఆంధ్రప్రదేశ్ సోషలిస్టు పార్టీ తరపున శ్రీ చక్రధర్‌గారు సందేశమిస్తూ కాంగ్రెసులోనుంచి బయటకు వచ్చినవారితో కలసి తమ పార్టీ పని చేయడానికి ఒక సదవకాశం లభించిందని సంతోషిస్తున్నామన్నారు. దేశంలోని ప్రజాస్వామికశక్తులను, సోషలిస్టుశక్తులను కూడగట్టి తద్వారా సోషలిస్టురాజ్యస్థాపనకుకృషిచేయడానికి దోహదమివ్వగలదనే ఆశాభావం వెలిబుచ్చారు.

శాసనసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు సందేశమిస్తూ శాసనసభలోపలా, బయటా ప్రజాహిత సమస్యలపై విక్కి కార్యాచరణకు దిగినప్పుడే ప్రజలకు ఎక్కువ మేలు చేకూర్చడం జరుగుతుందనీ నేడు ప్రతిపాదించిన నిరంతర విధానాలను ఆచరణలో ప్రజాస్వామ్యాన్ని రక్షించడం సాధ్యపడుతుందనీ అన్నారు. శాసనసభలోపల అన్నిప్రతిపక్షాలతోనూ అంగీకారయోగ్యమైన కార్యక్రమంతో ఒకే సమితిగా ఏర్పడి పనిచేయడం అవసరమని విజ్ఞప్తిచేశారు ఏఅంశాలమీదఎంత వరకు ప్రతిపక్షాలు విక్యకుపడగలవో వైట ప్రజా ఉద్యమాలు ఎంత బలీయంగా ఉంటాయో ఆ మేరకు విక్య కార్యాచరణ సాధ్యమని చెప్పారు.

శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తిగారు సందేశమిస్తూ విద్యార్థులంగంలో ప్రబలిన రాజకీయ నిరంకుశత్వ ధోరణిని అరికట్టాలని కోరారు. హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీ గులాం మహమ్మద్ ఇబ్రహీం లోడీగారు కొత్తపార్టీ స్థాపనను హర్షించారు.

శ్రీ గొతులచ్చన్నగారు కొత్తపార్టీ స్థాపనపై తీర్మానాన్ని ప్రతిపాదించుతూ తరుణం వచ్చినప్పుడు సంజీవరెడ్డివర్గంనుండి బయటపడేవాళ్ళు ఇంకా 30 మంది వరకు వుంటారని నూచించారు. వాళ్ళు సంజీవరెడ్డిగారి చెదిరింపులకు,

(మిగతా 2 వ పేజీలో)

కాంగ్రెసు పాలనలో నానాటా పెరుగుతున్న అవినీతినరికట్టాలి

ప్రజాస్వామ్య కార్యకర్తల సదస్సులో శ్రీకాకాని వెంకటరత్నంస్వాగతోపన్యాసం

విజయవాడ, ఫిబ్రవరి 12

నేడిక్కడ ప్రారంభమైన ప్రజాస్వామ్య కార్యకర్తల సదస్సు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు తమ స్వాగతోపన్యాసంలో యిలా చెప్పారు

ఆంధ్రదేశ రాజకీయ చరిత్రలో అనేక విధముల కీలకంగా పరిణమిల్లిన విజయవాడ పట్టణంలో ఈచారిత్రాత్మక మహాసభలకు ప్రజానాయకులు, ప్రజాప్రతినిధులు అయిన మిమ్ములనందరినీ ఆహ్వానించు భాగ్యము కలిగినందులకు నేనెంతో సంతోషించుచున్నాను.

"ఈ నాడిక్కడ సమావేశమైన మనలో ఆనునికి భూతిదేశచరిత్రలో అత్యంత గన్నిహిత సంబంధంగలవారెందరో వున్నారు. దేశస్వాతంత్ర్య పోరాటంలోను, అనంతరకాలములోను దశాబ్దాల తరబడి త్యాగనిరతితో, ప్రజాసేవా రంగాలలో పనిచేసినవారు, చేస్తున్నవారు, తమ జీవితాలనే ప్రజాసేవకంకితం చేసినవారు, దేశసేవలో కాకలుతీరిన యోధులు యీ సభలో అనేక మంది ఉన్నారు.

"అట్టిదీక్షాదక్షులగు మీముందు మీమీ ప్రాంతాలకు, మన రాష్ట్రానికి, దేశానికి సంబంధించిన జటిలసమస్య లెన్నో వున్నవి. వాటి సన్నింటినీ సమీక్షించుకొని, ప్రజాశ్రేయస్కరంగా పరిష్కరించేందుకు నడుము బిగించవలసిన దీక్షాసమయమిది.

"కాంగ్రెసు సంస్థ సభ్యులుగా, దాని రూపానికి భూమ్యులుగా లేము జీవితాలనే అంకితమిచ్చిన కార్యకర్తలు, నాయకులు నేడు ఆ సంస్థనుండి విడిపోయే పరిస్థితులు ఎలా ఏర్పడ్డాయి? ఆంధ్ర కాంగ్రెసు నాయకులను ఒడుతున్న కుర్చీ పెస్తంచారులే ఈ పరిస్థితుల్ని కల్పించారు. ప్రజాస్వామ్య మనేది కాగితాలమీద తప్ప ఆచరణలో హుళక్కి అవుతున్నది సంస్థ పేరు చెప్పుకుని బ్రతికి కుక్కంగసులు కొక్కులయ్యారు. నీతి నియమములకు తిలోదకాలిచ్చి, అవలక్షణాలన్నీ హస్తగతమున్న పటాటోపపు దోపిడివర్గాలు ప్రయోజనం, పబ్లిసిటీ రంగాలలో కుయుక్తులతో ప్రాబల్యాన్ని సంపాదించాయి. ప్రజాశ్రేయాన్ని మరిచి, క్రింద నుంచి పైవరకూ ఆ సంస్థ ఒక ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీగా తయారయింది.

దుష్పరిపాలన

"ఇక పరిపాలనా విధానాన్ని చూద్దాము. కాంగ్రెసు ఆదర్శాలకొరకై బ్రతుకుతున్నామని చెప్పుకునే మంత్రులు - ఆచరణలో స్వార్థపక్షపాతాలతో వ్యవహరిస్తున్నారు న్యాయాన్యాయాలతో నిమిత్తం లేకుండా తమకు, తమ పదవులకు, తమ బంధుమిత్ర పరివార ఆశ్రిత వర్గాలకూ అగ్రతాంబూలాలు లిచ్చుకుంటున్నారు. ప్రతి జిల్లాలోనూ ఒక రిగారు యేజంట్లును యేర్పరుచుకుని గోడౌన్ వ్యవహారం చేయిస్తున్నారు పరిపాలనకు సంబంధించిన అన్ని రంగాలలోనూ అవినీతి, ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి, స్వార్థపరత్వం విలయతాండవం చేస్తున్నాయి.

"కాంగ్రెసు పేరుతో, ప్రజాస్వామ్యం పేరుతో పక్షపాతంగా,

(మిగతా 2 వ పేజీలో)

విశాలాంధ్ర

భూసంస్కరణల ప్రత్యేక సంచిక
15-2-1959న వెలువడుతుంది

15వ తేదీ ఆదివారం వెలువడు విశాలాంధ్ర పత్రిక భూసంస్కరణల ప్రత్యేక సంచికగా ½ డెమ్మీ సైజులో 24 పేజీలలో వెలువడుతుంది

ప్రత్యేక సంచిక వెల 0-13 నయాపైసలు

ఆరోజు దిన పత్రికతోనహా వెల 0-19 నయాపైసలు

భూసంస్కరణల వారోత్సవ సందర్భంలో ప్రవారక దళాలకు యీ ప్రత్యేక సంచిక తోడ్పడుతుంది. ఈ సంచిక విడిగా కూడ సప్లయి చేయబడుతుంది కనీసం 10 కాపీలు తక్కువ లేకుండా ఆర్డరు పంపువారికి 20% కమీషన్ యివ్వబడుతుంది. పోస్టల్ ఖర్చులు ఆఫీసు భరిస్తుంది.

విడిగా ఆర్డరిచ్చువారు ముందుగానే పైకం పంపవలెను. పది కాపీలకు పైబడిన ఆర్డర్లకు మొత్తంలో కమీషన్ పోను మిగతా పైకం పంపవలెను. మీ ఆర్డర్లు 14 వ తేదీ నాటికి పంపినచో ప్రత్యేక సంచికలు సకాలములో అందునట్లు పంపగలము. తర్వాతవచ్చు ఆర్డర్లకు కూడ సప్లయిచేయబడును.

ఏజెంట్లు తమకెన్ని కాపీలు కావలయునో వెంటనే తెలుపవలెను

— మేనేజరు

'కోప్-ఫాబ్రిక్సు'
చేనేత వస్త్రాలు

* అందానికి
* పోడిమికి
* మన్నికకు

ప్రశస్తమైనవి

ది 8-2-59 నుండి 15-2-59 వరకు

విజయవాడ గాంధీనగరంలో గల మా చేనేత వస్త్ర ప్రదర్శనశాలలోను ఆంధ్రప్రదేశ్ అంతటనూగల మా డిపోలలోను

1 రూపాయికి తొమ్మిది నయాపైసలు చొ॥ రిబేటుతో అమ్మబడును

ఆంధ్ర చేనేత సహకార సంఘము,
గవర్నరుపేట, విజయవాడ-2

విశాలాంధ్ర
శుక్రవారం 13-2-1959

రాష్ట్రపతి ప్రసంగం

పార్లమెంటు ఉభయ సభల బడ్జెటు సమావేశాలు ప్రారంభమయ్యాయి. దేశాన్ని నేడెదుర్కొంటున్న తీవ్ర సమస్యల దృష్ట్యా, ఈ సమావేశాలకు, ఇందులో జరిగే చర్చలకు విశేష ప్రాధాన్యత ఉన్నది. కాని ఈసమావేశాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి చేసిన ప్రసంగంలో, ఆ తీవ్రత గుర్తింపుగాని వాటిని పరిష్కరించేదుకు కార్యదీక్షగాని వ్యక్తం కావటంలేదు.

నాగపూర్ కాంగ్రెసు మహాసభ ఆమోదించిన వ్యవసాయ సంస్కరణల తీర్మానం పైన మితవాద శక్తులు తీవ్ర మైన దాడి ప్రారంభించాయి. మూడో ప్రణాళిక రూపు రేఖలపై దేశంలో చర్చ ప్రారంభమైంది. ఆహార ధాన్యాల ధరలు రోజురోజుకు మొన్నటివరకు ఉన్న మత్తయ్ ఉదంతమే ఇందుకు తాజా ఉదాహరణ.

ప్రణాళికా రచనలోనూ అమలులోనూ అన్ని పక్షాల సహకారంతీసుకుంటామని రాష్ట్రపతి ప్రస్తావించటం సముచితంగానే ఉంది. అయితే ఈ సహకారం కేవలం మాటలలో మాత్రమే గాక, వివిధదశలలోనూ కార్యాచరణకు త్రోవతీయాలి – నిర్దిష్టమైన విధానాలు ఈ సహకారానికి ప్రాతిపదికగా ఉండాలి.

ప్రభుత్వ విధానాలలో ఇట్టి క్రియాశీలమైన మార్పు నేడు అవసరం. కాగా రాష్ట్రపతి ప్రసంగంలో అట్టి ధోరణి లేపి కానరావటంలేదు.

పథకం.

నాగపూర్ కాంగ్రెసు తీర్మానాలు అమలు జరిగి వాటి ప్రయోజనం ప్రజల కేమాత్రమైనా లభించాలంటే భూస్వాములుచేసే బినామీ మార్పిళ్లను ప్రభుత్వం వెంటనేనిరోధించాలి. కాని అట్టి ఆలోచనే కానరావటంలేదు.

గుత్త పెట్టుబడిదారీ వర్గాల వాదనకు విరుద్ధంగా లాభాలనార్జిస్తున్నారు. కాని కార్మికులన్యాయమైన కోర్కెలనుమాత్రం నిరాకరిస్తున్నారు. చివరకు ట్రిబ్యునల్స్ యిచ్చే తీర్పులను కూడా ఉల్లంఘిస్తున్నారు. వీటికితోడు ప్రభుత్వరంగ విస్తరణపై పెద్ద పెట్టున దాడిచేస్తున్నారు. ఇన్ని చేసినా ప్రభుత్వం వారిని అదుపులో పెట్టకుండా, మరికొన్ని సౌకర్యాలు కలిగిస్తున్నది.

అత్యున్నత ప్రభుత్వ వర్గాలలో అధికార దుర్వినియోగం, ఆశ్రితపక్షపాతం మితిమీరిపోతున్నవి. ప్రధాని అంతరంగిక కార్యదర్శిగా నిన్న మొన్నటివరకు ఉన్న మత్తయ్ ఉదంతమే ఇందుకు తాజా ఉదాహరణ.

ప్రణాళికా రచనలోనూ అమలులోనూ అన్ని పక్షాల సహకారంతీసుకుంటామని రాష్ట్రపతి ప్రస్తావించటం సముచితంగానే ఉంది. అయితే ఈ సహకారం కేవలం మాటలలో మాత్రమే గాక, వివిధదశలలోనూ కార్యాచరణకు త్రోవతీయాలి – నిర్దిష్టమైన విధానాలు ఈ సహకారానికి ప్రాతిపదికగా ఉండాలి.

ప్రభుత్వ విధానాలలో ఇట్టి క్రియాశీలమైన మార్పు నేడు అవసరం. కాగా రాష్ట్రపతి ప్రసంగంలో అట్టి ధోరణి లేపి కానరావటంలేదు.

నాగపూర్ కాంగ్రెసు మహాసభ ఆమోదించిన వ్యవసాయ సంస్కరణల తీర్మానం పైన మితవాద శక్తులు తీవ్ర మైన దాడి ప్రారంభించాయి. మూడో ప్రణాళిక రూపు రేఖలపై దేశంలో చర్చ ప్రారంభమైంది. ఆహార ధాన్యాల ధరలు రోజురోజుకు మొన్నటివరకు ఉన్న మత్తయ్ ఉదంతమే ఇందుకు తాజా ఉదాహరణ.

ప్రణాళికా రచనలోనూ అమలులోనూ అన్ని పక్షాల సహకారంతీసుకుంటామని రాష్ట్రపతి ప్రస్తావించటం సముచితంగానే ఉంది. అయితే ఈ సహకారం కేవలం మాటలలో మాత్రమే గాక, వివిధదశలలోనూ కార్యాచరణకు త్రోవతీయాలి – నిర్దిష్టమైన విధానాలు ఈ సహకారానికి ప్రాతిపదికగా ఉండాలి.

ప్రభుత్వ విధానాలలో ఇట్టి క్రియాశీలమైన మార్పు నేడు అవసరం. కాగా రాష్ట్రపతి ప్రసంగంలో అట్టి ధోరణి లేపి కానరావటంలేదు.

భారత మందుల పరిశ్రమాభివృద్ధి

రష్యా, తూర్పుయూరప్ దేశాలకు భారత ప్రభుత్వ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

సోవియట్ యూనియన్ నుండి మందులను దిగుమతి చేసుకోగలిగిస్తున్న భారతీయసంస్థలను ఎదుర్కొనే అడ్డంకులను లొంగిచడంలోసాయపడవలసిందిగా భారత ప్రభుత్వం సోవియట్ ప్రభుత్వాన్ని, తదితర తూర్పు యూరప్ ప్రజాతంత్ర దేశాలను అర్థించిందని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి పి కర్మార్కర్ నేడు లోక్ సభలో తెలియజేశారు.

బొమ్మల నమూనాబిల్లుపై జరిగిన చర్చకు జవాబిస్తూ శ్రీ కర్మార్కర్ పైవిధంగా చెప్పారు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు సోవియట్ యూనియన్, తదితర తూర్పుయూరప్ దేశాలనుండి మందులను దిగుమతి చేసుకోడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏర్పాట్లు దేశారసరాల్ని దృష్టిలో వుంచుకొనే జరుగుతాయి రష్యన్ ప్రతినిధివర్గ మొకటి ఇటీవలనే భారత దేశాన్ని సందర్శించిందని, ఆప్తుడా ప్రతినిధివర్గంతో కూడా చర్చలు జరిపానని శ్రీ కర్మార్కర్ తెలిపారు.

అంతకుముందు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి నాయర్ ప్రసంగిస్తూ, సోవియట్ యూనియన్ నుండి అధిక మందుల్ని భారత సంస్థలు దిగుమతి చేసుకోలేకపోవడానికి భారత బొమ్మల కంట్రోల్ చట్టాలు అడ్డు వస్తున్నాయన్నారు.

కొంతసేపు చర్చ జరిగిన తర్వాత సభవారు బిల్లును ఆమోదించారు.

ఆ తర్వాత భారతరిజర్వేషన సవరణ బిల్లు చర్చకు వచ్చింది. ఈ బిల్లు టొబాకో లేకుండా ప్రయాణంచేసే వారికి, అలాగే గొలుసులను అకారణంగా లాగేవారికి కఠినశిక్షలు విధించేందుకు ఉద్దేశించబడింది.

ఈ బిల్లును సభవారిముందు ప్రవేశపెడుతూ రైల్వేల ఉపమంత్రి శ్రీ నవాబ్ ఖాన్ పైన వివరించిన అక్రమ ప్రవర్తనకు సంబంధించిన వివరాలు రైల్వే అధికారుల దృష్టికి వచ్చాయని, అధికారులెంతకృషిచేసినా, అటువంటి పనులు జరుగుతున్నాయని చెప్పారు.

ఐక్యరాజ్యసమితి ప్రతినిధి కరాచీకి రాక

కరాచీ, ఫిబ్రవరి 11

అమెరికా – పాకిస్తాన్ ల మధ్య ద్వైపక్ష సైనిక ఒడంబడిక విషయమై మరికొంతసేపు చర్చలు జరిపేందుకై అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రత్యేక ప్రతినిధి జార్జి మెఫీ, అమెరికా సైన్యాధిపతి అడ్మిరల్ రాడ్‌ఫోర్డులు నేడు కరాచీకి వచ్చారు.

భారత - అమెరికా సంబంధాలు

న్యూయార్క్, ఫిబ్రవరి 11

భారత – అమెరికా దేశాలమధ్య సంబంధాలు నేడున్నంత సుహృద్భావ పూర్వకంగా ఇంతకుముందెన్నడూ లేవని అమెరికాలోని భారత రాయబారి శ్రీ ఎమ్ సి. చాగ్లా నేటిరాత్రి అమెరికాలోని భారతీయ సమితి సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

పాక్ మంత్రివర్గ మార్పులు

కరాచీ, ఫిబ్రవరి 11

పాక్ మంత్రివర్గంలోకి దేశంలోని మరింత తెలివిగల వారిని తీసుకునే వుద్దేశంలో నియంత అయూబ్‌ఖాన్ త్వరలోనే ప్రస్తుత మంత్రివర్గాన్ని పునర్నిర్మించ నున్నాడని నేడిక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలియ వచ్చింది. ఈమార్పు ఒక మాడు నాలుగు వారాలలోనే జరుగవచ్చునని తెలుస్తోంది.

రాజ్యసభ విశేషాలు

నెహ్రూ - నూన్ ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నెహ్రూ – నూన్ ఒప్పందం క్రింద జాపాయగురీ జిల్లాలోని బెరుబారీ యూనియన్‌నుపాకిస్తాన్‌కు దఖలుపరిచే విషయమై వచ్చిన ప్రశ్నలకు ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో సమాధాన మిచ్చారు. ఈ విషయమై త్వరలోనే ఒకబిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్ట నున్నామని, అప్పుడు సభ్యులందరూ దానిపై వివరమైన చర్చ జరుపవచ్చునని ఆయన నుడిచారు

బెరుబారీ యూనియన్‌పైన పాకిస్తాన్ కొట్టి హక్కు-లేదని ప్రభుత్వం స్పష్టం చేయాలని, రాడ్‌క్లిఫ్ అవార్డు తాయారుచేసిన పటం తప్పనిచారిత్రిక బడిందని శ్రీ భూపేష్ గుప్త (కమ్యూనిస్టు) అన్నారు. ఈ పటాన్ని ఆధారంగాతీసుకు నేప్రధానిఈప్రాంతాన్ని పాకిస్తాన్‌కు దఖలు పర్చడానికి ఒప్పుకున్నారనిశ్రీగుప్తావిమర్శించారు తాను స్వయంగా ఈ ప్రాంతాన్ని పరిశీలించి వచ్చానన్నారు. ఆ ప్రాంతానికి పాక్ భూభాగానికి అనుబంధమే లేదన్నారు ప్రధాని పంచి నమ్మకంలోనే వ్యవహరించి వుండవచ్చు కాని పాకిస్తాన్‌కు ఆప్రాంతంపై ఎట్టి హక్కు లేదనేది స్పష్టం అన్నారు.

మరో 11 సవరణలను ఆసందర్భంగానవని చెప్పి అధ్యక్షులు త్రోజీ వేశారు.

ఆంధ్ర, ఒరిస్సా, పంజాబ్‌లు మిగులురాష్ట్రాలు

ఆహారోత్పత్తిలో

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, పంజాబు రాష్ట్రాలు సాధారణంగా మిగులు రాష్ట్రాలని,' పోతే ఉత్తరప్రదేశ్, రాజస్తాన్, మద్రాసు, మైసూర్ రాష్ట్రాలు స్వయంపోషకంగా వున్నాయని కేంద్ర ఆహార మంత్రి నేడు లోక్‌సభలో ఒక సభ్యునికి లిఖిత పూర్వకసమాధానంలో తెలియపరిచారు దేశాన్ని స్వయంపోషకం చేయాల్సిన అవసరం వుందన్నారు.

ఒకరాష్ట్రం మిగులుగాని, కాకపోనీ ఆయా రాష్ట్రాల ఉత్పత్తిలో అభివృద్ధిని రాబడానికి ఎంతో అవకాశముంది అయితే ప్రతి ప్రాంతమూ, ప్రతి రాష్ట్రమూ స్వయంపోషకంకాగలనుంచి మేమిప్పుడు కాంగ్రెస్ నుండి విడిపోవడానికి, ఈ బురదలో నుంచి బయటపడి ఒక కొత్త రాజకీయ పక్షాన్ని ఏర్పరచడానికి నిశ్చయించుకోక తప్పలేదు.

సామ్యవాద విధానమూ కార్యక్రమమూ కల ఒక పరిపూర్ణమైన రాజకీయ పక్షాన్ని ఏర్పరచేందుకు నిశ్చయించుకున్నాం. ఈ ఉపన్యాసంలో ఆ విధానాన్ని, కార్యక్రమాన్ని పూర్తిగా వివరించేందుకు నేను పూనుకోవడంలేదు. మనల్ని ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్య సమస్యలను మాత్రమే ఉదహరిస్తాను

భూసంస్కరణలు

భూసంస్కరణల సమస్య అనేక సంవత్సరాలుగా మన దృష్టిలో వుంది. అటువంటి ముఖ్యమైన జీవనాడివంటి సమస్య ఇంతకాలం జాప్యం చేయబడటం విచారకరం ఈ జాప్యంవల్లనైతేనేమి అనిశ్చిత పరిస్థితి ఏర్పడి వారి సృజనాత్మకశక్తి, వుత్సాహమూ కుంటుపడ్డాయి. అందువల్ల ఆహారోత్పత్తి దెబ్బతింది భూమి మీద ఏర్పడిన ఒత్తిడిని దృష్టిలో వుంచుకొని సాంఘిక న్యాయాన్ని సాధించడంకోసం భూవసతులమీద ఒక పరిమితిని ఏర్పరచి, వెంటనే అమలుజరపవలసి వుంది. ఇతర రంగాలలో కూడా ఆదాయంమీద పరిమితిని ఏర్పరచాలనేది ముఖ్య సమస్యయే. మూడవ పంచవర్ష ప్రణాళిక అంతంలోపుగా అన్ని రంగాలలోని ఆదాయాలమీద సీలింగులు ఏర్పరచి అమలు జరపాలని నేను వాంఛిస్తున్నాను.

కరిక్టు, కనిష్ట ఆదాయాలు 1 10 నిష్పత్తిలో వుండేటట్లు పరిమితులు ఏర్పరిస్తే కొంతవరకు సాంఘికన్యాయం సెలకొంటుందనుకుంటాను.

సహకార వ్యవసాయం

సంయుక్త సహకారసేద్యం సమస్య కూడా ప్రముఖమైనదే. ఇతర దేశాలలోనూ కొద్దిగా మనదేశంలోనూ ఈ విధానం అంతగా ప్రోత్సాహకరంగా లేదని చెప్పక తప్పదు ఏమైనప్పటికి ప్రత్యక్ష, పరోక్ష బలవంతాలద్వారా ఈ విధానం అమలుజరుపజాలదు తే విధ్వంసకర ఫలితాలు వచ్చితీరుతాయి. ప్రభుత్వ బంజరుభూములు, భూదాన భూక్షేత్రాలు, భూవసతిలేని వ్యవసాయ కూలీలక్షేత్రం సముచిత ఆదాయం దృష్టిలో వుంచుకొని పంచిపెట్టాలి. ఫైతులు తమకు తాముగా సంయుక్త సహకార సంఘాలను ఏర్పరచుకుంటామంటే నిర్బంధంగా ప్రయోగం చేయవచ్చు

ఇప్పుడు మనల్ని ఎదుర్కొన్న ఆర్థికసమస్యలలో ఆహార ధాన్యాల ధరల సమస్య అతి ముఖ్యమైనది. ధాన్యాల ధరలు రైతుల వుత్సాహాన్ని ప్రోత్సహించేటంత ప్రతిఫలం యిచ్చే విగా వుండాలి వెంటనే వ్యవసాయ కూలీలకు సముచితమైన వేతనాలు నిర్ణయింపబడి అమలుజరిపి ఆ ఖర్చులు కూడా రైతులు ఆదుకోగలిగేటట్లుగా ధాన్యాల ధరలుండాలి కాని యీ ధరలు వినియోగదారులు భరించ గలవిగా సమంజసంగా వుండాలి. ఇందుకోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీయిచ్చే "హెచ్‌ధరల సూత్రాలు" ఏర్పరచవలసి రావచ్చు

మద్యనిషేధం

నీద్ధాంతరీత్యా మద్యపాన నిషేధం సమర్థనీయమే కాని, దురదృష్టవశాత్తు యిప్పటి పరిపాలనా యంత్రాంగం వున్న స్థితిలో ఈ చట్టం పూర్తిగా విఫలం కావడమేకాక, అనేకమైన సాంఘిక మిచ్ఛిమా, అనారోగ్యకరమూ అయిన అలవాట్లకు, ఫలితాలకు దోహదీస్తున్నది. కట్టి దిద్దితం – మాత్రమే చాలదని, ఆచరణలో రాగల ఫలితాలను కూడా జాగ్రత్తగా, నిర్మొహమాటంగా అంచనాచేయాలనీ మనం గ్రహించవలసిన సమయం ఆసన్నమయిందని చెప్పేందుకు నాకెలాంటి సంకోచమూ లేదు. ఈ విషయం మీద చాలాకాలం క్రితమే 1954 లో రామమూర్తి కమిటీ ఒక నివేదికను యిచ్చింది ఆ నివేదిక లోని వాస్తవికతను తెరువాత అనుభవం రుజువు చేసింది. కమిటీ నివేదికనుఅమలు జరపాలని ఈ అనుభవంవలన బోధపడుతున్నది

పారిశ్రామిక కార్మికులు

ఇటీవలి సంవత్సరాలలో పారిశ్రామిక కార్మికులు సౌష్ఠవమైన క్రెడిట్ యూనియనులుగా సుసంఘటిత మౌతున్నారు వారు తమ సమస్యలను పరిష్కరించుకోవడంలో నానాటికి ఎక్కువ శక్తిని ప్రదర్శించగలుగుతున్నారని చెప్పడానికి నే సెంసో పంతోషిస్తున్నాను ఈ క్రెడిట్ యూనియన్ వ్యవస్థయం మరింత పరిష్కృతమైన పునాదులపై కిదిలి కార్మికులకు కనీస జీవితావసరాలనైనా తీర్చగల ఫలితాలను రాబట్టి, వుత్పత్తులను ఇతోధికంగా పెంచేందుకు తోడ్పడుతుందని ఆశిస్తున్నాను చివరికి కార్మికుడుకూడా పరిశ్రమల యాజమాన్యంలో ఒక భాగస్తుడయేందుకు తగిన విధానాన్ని రూపొందించేందుకు కావలసిన వివరాలన్నీ పరిశీలించాలని సూచిస్తున్నాను. ప్రణాళికా కార్యక్రమాలలో గ్రామాలలో, బస్తీలలో కారాన్నిచ్చి దేశంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఆర్థంచేసుకోడానికి పరిరక్షించడానికి తగిన వాతావరణాన్ని సెలకొల్పడంలో తోడ్పడమని ఆర్థిస్తున్నాను.

ఎన్. జి. ఓ. లు

ఉపాధ్యాయులు నాలుగవ తరగతి ఉద్యోగులు యితర ఎన్. జి. ఓ లు జీతాల పరిమితుల సమస్య, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగుల గ్రేడులు హోదాల సంలీన సమస్య చాలా ముఖ్యమైనవి ఆర్థిక, ప్రణాళికా మంత్రులూ, ఇతరులూగల కేమిటీ నిర్మాణం, దాని కివ్వబడిన అనశాలు ఏ మాత్రమూ ఆశాజనకంగాలేవు. అందువల్ల ఆకమిటీ నిశ్చేక చాలా నిరుత్సాహంగావుంది. ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుగుచున్న ఈనాడు ఈ ఉద్యోగులు నిర్వర్తించవలసిన బాధ్యతలకు తగిన ఉత్సాహాన్ని వేటి పాలనాయంత్రం మూలస్వరూపం కలిగించలేదని, అందువల్లనే అసంతృప్తి మితిమీరుతున్నదని భావ్యంకాదురూ గుర్తించాలి. అందువల్ల ప్రస్తుతపు కేమిటీ సిఫారసులను అమలు జరపాదనీ, ఈ సమస్యకు సంబంధించిన అన్ని దృక్పథాలను పరిశీలించి ఆరునెలలలోగా తగు సిఫారసు చేసేందుకు వున్న తాధికారాలు గల ఒక కమిటీని ఏర్పరచాలని సూచిస్తున్నాను. ఆ కమిటీలో ఆర్థిక నిపుణులూ సభ్యులుగా వుండాలి. ఒక సీనియర్ న్యాయాధికారిఅధ్యక్షుడుగావుండాలి ఆ కమిటీ నివేదికను తప్పక అమలు పరచాలి ఈ లోపుగా ఈ ఉద్యోగులకు సెలకు పదిరూపాయలు తాత్కాలిక అలవెన్సును యివ్వాలి.

పరిపాలనా యంత్రాన్ని సంస్కరించాలి

ఇంకా సమీక్షించవలసిన సమస్య లెన్నో ఉన్నాయి. నేను పైన ప్రస్తావించినట్లు అన్ని వివరాలను యిక్కడ చర్చించబోవడంలేదు. కాని ఒక ముఖ్యమైన విశేషాన్ని నొక్కిచెప్పాలనుకుంటున్నాను. ప్రతి రాజకీయపార్టీకూడా తన ఆశయ, కార్యక్రమాలను ఎంతో వివరంగా వుద్ఘాటిస్తుంది. అవి చదవడానికి అందంగా, ఆకర్షణీయంగా వుండవచ్చు. కాని అవి ఎంతబాగా అమలుపరుచ బడుతున్నాయా అనేదే అసలుప్రశ్న. కార్యక్రమాన్ని అమలు జరుపవలసిన పాలకయంత్రాంగం యొక్క నిజాయితీ, సామర్థ్యం, వుత్సాహం ఎలాంటివి? ప్రస్తుతం అనేక కారణాలవల్ల – ముఖ్యంగా లంచగొండితనం, రాజకీయ ముఠా ప్రయోజనాలకోరకై ఇతరులు బ్యాంగి కిలిగించుకోడంవల్ల – పాలనా యంత్రంలో ఉత్సాహం, సృజనాత్మక కృషి నశించాయి. అందువల్ల మొట్ట మొదటగా పాలనాయంత్రాన్ని సంస్కరించాలి. చట్టాలకు గౌరవం, జీవితానికి, భృతికి రక్షణ సెలకొల్పాలి మన ఆదర్శమైన సామ్యవాద ప్రజాస్వామిక సంఘాన్ని స్థాపించుటకు సేందుకు ఘనంగాను పవిత్రమైన పాలనా యంత్రాన్ని రూపొందించాలి ఆ యంత్రాంగం సమర్థంగా, సముత్సాహంగా పనిచేసేటట్లుచూడాలి ప్రజలు నిర్ణిబంధంగా సముత్సాహంతో సహకరించేట్లు ప్రయత్నం చేయాలి

బలమైన ప్రతిపక్షం అవసరం

ప్రజాస్వామిక వ్యవస్థలలో ప్రజాస్వామ్యం అమలుజరగడానికి వివిధ పార్టీల సంఖ్యాబలాలువుండే నిష్పత్తి ఎంతో ప్రభావం కలిగివుంటుంది. "అధికారం అవినీతికి కారణమైతే, సంపూర్ణాధికారం పూర్తిగా అవినీతికే దారితీస్తుంది అనేది చిరకాలపుసామెత" వైన విరిచిచినట్లు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో బ్రూట్ మెజారిటీ గల కాంగ్రెసుపార్టీ కుల మత మనస్తత్వం, సంకుచితదృష్టికలుగుటతో, ఈరాష్ట్రంలో ప్రజాస్వామ్యం అమలు జరగడంపట్ల నియంతృత్వ ధృక్పథాన్ని పెంపొందేటట్లు చేసింది చిరకాలం గా సంపూర్ణాధికారం చేకూరడంవల్ల ఆధురకు కాంగ్రెసు అధిష్టాన వర్గంలో కూడా ఈ దుశ్చలితం ప్రాకింది. ఒక వేళ ఈ పరిస్థితిలోనే ఈ దుర్లక్షణం గర్భితమైయుండేమో! ఈ పరిస్థితులు ప్రజలకు ప్రజాస్వామ్యంలో గల విశ్వాసాన్ని ధ్వంసం చేయక పూర్వమే మనం తీవ్ర చర్యలు తీసుకోవాలి ఈ గుత్తాధికారధోరణిని నిరూత్సాహంచేందుకు అసెంబ్లీలోనూ, బయటా బలీయమైన ప్రతిపక్షాన్ని నిర్మించడం కంటె తరుణోపాయంలేదు మనం కాంగ్రెసునుంచి విడిపోవడానికి చేసుకున్న నిశ్చయం రాష్ట్రంలో ప్రజాస్వామ్య పునాదులను బలపరిచేందుకు, బలపరిచేందుకు దోహదీస్తుందని విశ్వసిస్తున్నాను.

ఇప్పుడు ధైర్యంగా కొత్తదోవ తొక్కడానికి మనల్ని వుత్సాహ పరుస్తున్న కారణాలలో ఇవికొన్ని సామ్యవాద ప్రజాస్వామ్య ఆదర్శాలతో ఒక కొత్త పార్టీని స్థాపించడం అంటే ఎన్నో క్లిష్టసమస్యల సెదుర్కోవాలని మనకు పూర్తిగా తెలుసు ప్రజలు తమ సహకారాన్ని, ఆశీర్వాదాలను యివ్వాలని ప్రార్థిస్తున్నాను. రాష్ట్రంలోని అభ్యుదయకర రాజకీయ పక్షాలన్నీ తమకుపూర్తి సహకారాన్నిచ్చి దేశంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఆర్థంచేసుకోడానికి పరిరక్షించడానికి తగిన వాతావరణాన్ని సెలకొల్పడంలో తోడ్పడమని ఆర్థిస్తున్నాను.

ఎన్. జి. ఓ. లు

ఉపాధ్యాయులు నాలుగవ తరగతి ఉద్యోగులు యితర ఎన్. జి. ఓ లు జీతాల పరిమితుల సమస్య, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ఉద్యోగుల గ్రేడులు హోదాల సంలీన సమస్య చాలా ముఖ్యమైనవి ఆర్థిక, ప్రణాళికా మంత్రులూ, ఇతరులూగల కేమిటీ నిర్మాణం, దాని కివ్వబడిన అనశాలు ఏ మాత్రమూ ఆశాజనకంగాలేవు. అందువల్ల ఆకమిటీ నిశ్చేక చాలా నిరుత్సాహంగావుంది. ప్రణాళిక, అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరుగుచున్న ఈనాడు ఈ ఉద్యోగులు నిర్వర్తించవలసిన బాధ్యతలకు తగిన ఉత్సాహాన్ని వేటి పాలనాయంత్రం మూలస్వరూపం కలిగించలేదని, అందువల్లనే అసంతృప్తి మితిమీరుతున్నదని భావ్యంకాదురూ గుర్తించాలి. అందువల్ల ప్రస్తుతపు కేమిటీ సిఫారసులను అమలు జరపాదనీ, ఈ సమస్యకు సంబంధించిన అన్ని దృక్పథాలను పరిశీలించి ఆరునెలలలోగా తగు సిఫారసు చేసేందుకు వున్న తాధికారాలు గల ఒక కమిటీని ఏర్పరచాలని సూచిస్తున్నాను. ఆ కమిటీలో ఆర్థిక నిపుణులూ సభ్యులుగా వుండాలి. ఒక సీనియర్ న్యాయాధికారిఅధ్యక్షుడుగావుండాలి ఆ కమిటీ నివేదికను తప్పక అమలు పరచాలి ఈ లోపుగా ఈ ఉద్యోగులకు సెలకు పదిరూపాయలు తాత్కాలిక అలవెన్సును యివ్వాలి.

పరిపాలనా యంత్రాన్ని సంస్కరించాలి

ఇంకా సమీక్షించవలసిన సమస్యలెన్నో ఉన్నాయి. నేను పైన ప్రస్తావించినట్లు అన్ని వివరాలను యిక్కడ చర్చించబోవడంలేదు. కాని ఒక ముఖ్యమైన విశేషాన్ని నొక్కిచెప్పాలనుకుంటున్నాను. ప్రతి రాజకీయపార్టీకూడా తన ఆశయ, కార్యక్రమాలను ఎంతో వివరంగా వుద్ఘాటిస్తుంది. అవి చదవడానికి అందంగా, ఆకర్షణీయంగా వుండవచ్చు. కాని అవి ఎంతబాగా అమలుపరుచ బడుతున్నాయా అనేదే అసలుప్రశ్న. కార్యక్రమాన్ని అమలు జరుపవలసిన పాలకయంత్రాంగం యొక్క నిజాయితీ, సామర్థ్యం, వుత్సాహం ఎలాంటివి? ప్రస్తుతం అనేక కారణాలవల్ల – ముఖ్యంగా లంచగొండితనం, రాజకీయ ముఠా ప్రయోజనాలకోరకై ఇతరులు బ్యాంగి కిలిగించుకోడంవల్ల – పాలనా యంత్రంలో ఉత్సాహం, సృజనాత్మక కృషి నశించాయి. అందువల్ల మొట్ట మొదటగా పాలనాయంత్రాన్ని సంస్కరించాలి. చట్టాలకు గౌరవం, జీవితానికి, భృతికి రక్షణ సెలకొల్పాలి మన ఆదర్శమైన సామ్యవాద ప్రజాస్వామిక సంఘాన్ని స్థాపించుటకు సేందుకు ఘనంగాను పవిత్రమైన పాలనా యంత్రాన్ని రూపొందించాలి ఆ యంత్రాంగం సమర్థంగా, సముత్సాహంగా పనిచేసేటట్లుచూడాలి ప్రజలు నిర్ణిబంధంగా సముత్సాహంతో సహకరించేట్లు ప్రయత్నం చేయాలి

చెన్నారెడ్డి అధ్యక్షోపన్యాసం

(ఒకటవ పేజీ తరువాయి)

గమనించి మేమిప్పుడు కాంగ్రెస్ నుండి విడిపోవడానికి, ఈ బురదలో నుంచి బయటపడి ఒక కొత్త రాజకీయ పక్షాన్ని ఏర్పరచడానికి నిశ్చయించుకోక తప్పలేదు.

సామ్యవాద విధానమూ కార్యక్రమమూ కల ఒక పరిపూర్ణమైన రాజకీయ పక్షాన్ని ఏర్పరచేందుకు నిశ్చయించుకున్నాం. ఈ ఉపన్యాసంలో ఆ విధానాన్ని, కార్యక్రమాన్ని పూర్తిగా వివరించేందుకు నేను పూనుకోవడంలేదు. మనల్ని ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్య సమస్యలను మాత్రమే ఉదహరిస్తాను

భూసంస్కరణలు

భూసంస్కరణల సమస్య అనేక సంవత్సరాలుగా మన దృష్టిలో వుంది. అటువంటి ముఖ్యమైన జీవనాడివంటి సమస్య ఇంతకాలం జాప్యం చేయబడటం విచారకరం ఈ జాప్యంవల్లనైతేనేమి అనిశ్చిత పరిస్థితి ఏర్పడి వారి సృజనాత్మకశక్తి, వుత్సాహమూ కుంటుపడ్డాయి. అందువల్ల ఆహారోత్పత్తి దెబ్బతింది భూమి మీద ఏర్పడిన ఒత్తిడిని దృష్టిలో వుంచుకొని సాంఘిక న్యాయాన్ని సాధించడంకోసం భూవసతులమీద ఒక పరిమితిని ఏర్పరచి, వెంటనే అమలుజరపవలసి వుంది. ఇతర రంగాలలో కూడా ఆదాయంమీద పరిమితిని ఏర్పరచాలనేది ముఖ్య సమస్యయే. మూడవ పంచవర్ష ప్రణాళిక అంతంలోపుగా అన్ని రంగాలలోని ఆదాయాలమీద సీలింగులు ఏర్పరచి అమలు జరపాలని నేను వాంఛిస్తున్నాను.

కరిక్టు, కనిష్ట ఆదాయాలు 1 10 నిష్పత్తిలో వుండేటట్లు పరిమితులు ఏర్పరిస్తే కొంతవరకు సాంఘికన్యాయం సెలకొంటుందనుకుంటాను.

సహకార వ్యవసాయం

సంయుక్త సహకారసేద్యం సమస్య కూడా ప్రముఖమైనదే. ఇతర దేశాలలోనూ కొద్దిగా మనదేశంలోనూ ఈ విధానం అంతగా ప్రోత్సాహకరంగా లేదని చెప్పక తప్పదు ఏమైనప్పటికి ప్రత్యక్ష, పరోక్ష బలవంతాలద్వారా ఈ విధానం అమలుజరుపజాలదు తే విధ్వంసకర ఫలితాలు వచ్చితీరుతాయి. ప్రభుత్వ బంజరుభూములు, భూదాన భూక్షేత్రాలు, భూవసతిలేని వ్యవసాయ కూలీలక్షేత్రం సముచిత ఆదాయం దృష్టిలో వుంచుకొని పంచిపెట్టాలి. రైతులు తమకు తాముగా సంయుక్త సహకార సంఘాలను ఏర్పరచుకుంటామంటే నిర్బంధంగా ప్రయోగం చేయవచ్చు

ఇప్పుడు మనల్ని ఎదుర్కొన్న ఆర్థికసమస్యలలో ఆహార ధాన్యాల ధరల సమస్య అతి ముఖ్యమైనది. ధాన్యాల ధరలు రైతుల వుత్సాహాన్ని ప్రోత్సహించేటంత ప్రతిఫలం యిచ్చే విగా వుండాలి వెంటనే వ్యవసాయ కూలీలకు సముచితమైన వేతనాలు నిర్ణయింపబడి అమలుజరిపి ఆ ఖర్చులు కూడా రైతులు ఆదుకోగలిగేటట్లుగా ధాన్యాల ధరలుండాలి కాని యీ ధరలు వినియోగదారులు భరించ గలవిగా సమంజసంగా వుండాలి. ఇందుకోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సబ్సిడీయిచ్చే "హెచ్‌ధరల సూత్రాలు" ఏర్పరచవలసి రావచ్చు

మద్యనిషేధం

నీద్ధాంతరీత్యా మద్యపాన నిషేధం సమర్థనీయమే కాని, దురదృష్టవశాత్తు యిప్పటి పరిపాలనా యంత్రాంగం వున్న స్థితిలో ఈ చట్టం పూర్తిగా విఫలం కావడమేకాక, అనేకమైన సాంఘిక మిచ్ఛిమా, అనారోగ్యకరమూ అయిన అలవాట్లకు, ఫలితాలకు దోహదీస్తున్నది. కట్టి దిద్దితం – మాత్రమే చాలదని, ఆచరణలో రాగల ఫలితాలను కూడా జాగ్రత్తగా, నిర్మొహమాటంగా అంచనాచేయాలనీ మనం గ్రహించవలసిన సమయం ఆసన్నమయిందని చెప్పేందుకు నాకెలాంటి సంకోచమూ లేదు. ఈ విషయం మీద చాలాకాలం క్రితమే 1954 లో రామమూర్తి కమిటీ ఒక నివేదికను యిచ్చింది ఆ నివేదిక లోని వాస్తవికతను తెరువాత అనుభవం రుజువు చేసింది. కమిటీ నివేదికనుఅమలు జరపాలని ఈ అనుభవంవలన బోధపడుతున్నది

పారిశ్రామిక కార్మికులు

ఇటీవలి సంవత్సరాలలో పారిశ్రామిక కార్మికులు సౌష్ఠవమైన క్రెడిట్ యూనియనులుగా సుసంఘటిత మౌతున్నారు వారు తమ సమస్యలను పరిష్కరించుకోవడంలో నానాటికి ఎక్కువ శక్తిని ప్రదర్శించగలుగుతున్నారని చెప్పడానికి నే సెంసో పంతోషిస్తున్నాను ఈ క్రెడిట్ యూనియన్ వ్యవస్థయం మరింత పరిష్కృతమ

రేడియో

శనివారం, ఫిబ్రవరి 14

విజయవాడ

ఉదయం 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని, 7-0 తె వా, 7-15 లలిత సంగీతం, 7-30 వార్తలు, సుప్రభాతం, 8-15 హిం వార్తలు, మధ్యాహ్నం 12-30 వనితా వాణి, 1-0 కార్మికుల కార్యక్రమం, 1-30 అఖిల భారత సంగీత కార్యక్రమాల నుండి 2-0 ఆకాశవాణి రికార్డింగ్స్, 2-20 బొమ్మరిల్లు, సాయంత్రం 5-0 సంగీత కచేరీ, 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వార్తలు, 7-15 గ్రామస్థులకు, 7-40 ఫిల్మ్ సంగీతం, 8-0 వార్తా సత్యవతి, 8-45 లలిత సంగీతం, 9-15 'హాస్య వల్లరి' 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11-0 సమాప్తి.

హైదరాబాద్-బి

ఉదయం. 6-30 సుప్రభాత్, మధ్యాహ్నం: 12-30 వనితావాణి - (విజయవాడ రిలే), 2-10 వయొలిన్, 2-20 బొమ్మరిల్లు, సాయంత్రం 5-0 సంగీత కచేరీ, 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె వా., 7-15 గ్రామస్థులకు, 7-30 ప్రసంగం (విజయవాడ నుండి రిలే), 7-40 లలిత సంగీత్, 9-15 'హాస్యవల్లరి' (విజయవాడ నుండి రిలే), 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం, (ఢిల్లీనుండి రిలే), 11-0 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, ఫిబ్రవరి 12

[మధ్యాహ్నం Xoll 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి పుల్లా	117	8 0
మూస	116	8 0
సవరను	76	4 0
కొండి. 100 తులములు	194	0 0
తులము	2	0 0

ధాన్యం ధరలు

24 కొంబరు	రు. 26	0 0
వంకసన్నాలు	24	8 0
12 కొంబరు	23	8 0
అక్కుళ్ళు	22	4 0
తునుము	22	8 0

బియ్యం ధరలు

24 కొంబరు	రు. 60	0 0
వంకసన్నాలు	58	0 0
12 కొంబరు	55	0 0
అక్కుళ్ళు	52	0 0
తునుము	52	8 0

అపరాల ధరలు

మినుములు 240 కొ	54	8 0
కందులు	59	0 0
పచ్చపెసలు (మెట్టవి)	60	0 0
పెసలు దేశవాళీ	65	0 0
,, (పంజాబ్)	61	0 0
ధనియాలు 25 కుంచాలు	80/-	88/-
ఉలవలు	38	8 0
ఆముదాలు	42	0 0
పంచదార (వుయ్యూరు)	107	12 0
కొబ్బరినూనె డబ్బా	40	0 0
కొబ్బరి మణుగు	8	12 0
బెల్లం మణుగు	4-4-0	6 0 0
మిర్చి ,,	17-0-0	28 0 0
నీరుల్లి ,,	1- 9-0	2 4 0
చింతపండు ,,	6-8-0	8 8 0
నువ్వులనూనె ,,		88 8 0
దేవరనెగపప్పు 177 కొ		
జగ్గయ్యపేట	60	4 0
కోదాడ	62	0 0
నూనె మణుగు	16	12 6
కోక్ 160 కొనులు	21	10 0
కొబ్బరికాయలు 1000 కొ	227	0 0
సంచులు	96	4 0
డిటో ఫార్వర్డ్	88	0 0
తవుడు 2 వ పట్టు	12	0 0
3 వ పట్టు	18	0 0

భూసంస్కరణల వారోత్సవం

తెనాలి తాలూకాలో దాదాపు 100 గ్రామాలలో యాత్ర జరపాలని కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

తెనాలి, ఫిబ్రవరి 10

తెనాలితాలూకాలో దాదాపు వంద గ్రామాలలో భూసంస్కరణలను గురించి ప్రచారం చేయాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించింది

ఈ సందర్భంలో మూడు కేంద్రాలలో పార్టీసభ్యుల, సానుభూతిపరుల సమావేశాలు జరిగాయి

కొల్లూరు ఫిర్కా, అమృతలూరు ఫిర్కా చేమూరుఫిర్కాల సమావేశం ఫిబ్రవరి 6 వ తేదీ చేమూరులో జరిగింది 250 మంది హాజరైనారు. జిల్లాకమిటీ తరఫున శ్రీ కృష్ణ, మోపెగార్లు, తాలూకా కమిటీ తరఫున శ్రీ పర్చూరి నాగేశ్వరరావు, శ్రీ రావిఅయ్యయ్యగార్లు హాజరైనారు 70 మంది దళసభ్యులలో, 35 గ్రామాలు ప్రచారం చేయడానికి కార్యక్రమం తీసుకొన్నారు.

కొల్లిపర, దుగ్గిరాల ఫిర్కాలలోగల కొంతభాగం, కొల్లూరు ఫిర్కాలలో కొన్ని గ్రామాలనుండి కొల్లిపరలో ఈనెల 7 వ తేదీన పార్టీసభ్యుల, సానుభూతిపరుల సమావేశం జరిగింది 250 మంది హాజరైనారు జిల్లాకమిటీ తరఫున శ్రీ లావు బాలగంగాధరరావు, శ్రీ మోపె, తాలూకాకమిటీ తరఫున శ్రీ పర్చూరి నాగేశ్వరరావు, శ్రీ గుడిబండ శివబసవిరెడ్డిగార్లు హాజరైనారు 70 మందితో 34 గ్రామాల్లో యాత్రా దళ ప్రచారానికి కార్యక్రమం తీసుకొన్నారు.

తెనాలి పట్టణంలో ఈనెల 8 వ తేదీ తెనాలి, చేబ్రోలు, దుగ్గిరాల ఫిర్కాల పార్టీసభ్యుల, సానుభూతిపరుల సమావేశం జరిగింది 200 మంది హాజరైనారు జిల్లాకమిటీ తరఫున శ్రీ లావు బాలగంగాధరరావు, శ్రీ మోపె, తాలూకా కమిటీ తరఫున శ్రీ నాగేశ్వరరావు, శ్రీ అయ్యయ్యగార్లు హాజరైనారు 80 గ్రామాల్లో 70 మంది దళసభ్యులలో, ప్రచారం చేయాలని కార్యక్రమం నిర్ణయించుకొన్నారు.

తెనాలి తాలూకాలోని అన్ని గ్రామాల్లోను ఈ భూసంస్కరణల ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికై పార్టీసభ్యులు, సానుభూతి పరులు ఉత్సాహంతో ముందుకు వచ్చి బాధ్యతలు తీసుకొంటున్నారు

తెనాలి పట్టణ కమ్యూనిస్టుకమిటీ కార్యవర్గ సమావేశం ఈనెల రవ తేదీన ఆదివారం పట్టణంలో భూసంస్కరణల వారోత్సవ సందర్భంలో జరిగే ఊరేగింపు, బహిరంగసభలను జయప్రదం చేయటానికిపనివిధిబద్ధ చేసుకొన్నారు.

మైలవరం ఫిర్కాలో 34 గ్రామాల పర్యటనకు నిర్ణయం

మైలవరం, ఫిబ్రవరి 10

మైలవరం ఫిర్కా కమ్యూనిస్టు సభ్యుల, సానుభూతిపరుల జనరల్ బాడీ సమావేశం నిన్న మైలవరంలో శ్రీగుంటక సుబ్బారెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారు రాజకీయ రిపోర్టు ఇచ్చారు.

భూసంస్కరణల యాత్రను జయప్రదం చేయడానికిగాను కొండపల్లి, మైలవరం ఫిర్కాలు కలిపి ఒక దళంగా ఎర్రవడి 15 వ తేదీ ఉదయం కొండపల్లి ఫిర్కా చాములూరులో బయలుదేరి 20 వ తేదీ రాత్రికి మైలవరం ఫిర్కా చీమలపాడు చేరడంతో ముగించాలని మొత్తం 34 గ్రామాలలో ప్రచారం చేసి 7 గ్రామాలలో బహిరంగ సభలు పెట్టాలని కార్యక్రమం నిర్ణయించుకున్నారు.

గన్నవరం తాలూకాలో పాదయాత్రకార్యక్రమం

గన్నవరం, ఫిబ్రవరి 11

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకాలో భూసంస్కరణలపై ప్రచారానికి ఈనెల 14 నుంచి 21 వ తేదీవరకు 8 దళాలు పాదయాత్ర జరుపుతాయి మొదటిదళం 14 వ తేదీ సాయంత్రం 4 గంటలకు తేలప్రోలులో తన కార్యక్రమాన్ని ప్రారంభిస్తుంది. ఆరాత్రి బహిరంగసభలో శ్రీ చలసాని వాసుదేవరావుగారు ఉపన్యసిస్తారు. ఈ దళం కాటూరు కేంద్రం మినహా వీరవల్లి బ్రాంచులలోని 26 గ్రామాలలో ప్రచారం చేసి 19 వ తేదీ సాయంత్రం ఉంగుటూరులో ముగింపు చేస్తుంది.

2 వ దళం 15 తేదీ ఉదయం 7 గంటలకు పాయిఖాపురంలో తన యాత్రను ప్రారంభించి గన్నవరం బ్రాంచులోని 26 గ్రామాలలో ప్రచారం చేసి 19 తేదీ రాత్రి మానికొండలో తన యాత్రను ముగింపు చేస్తుంది. ఈ దళంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారు పాల్గొంటారు ముస్తాబాద్

'సోషలిస్టు జగన్నాధ రథం జైత్రయాత్ర ఆగబోదు'

రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ పట్టాభిరామన్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ప్రణాళికను దెబ్బతీయడానికి పెట్టుబడిదారీవర్గం సుసంఘటిత పద్ధతిలో ప్రభుత్వాలు సాగిస్తున్నదనీ. సోషలిజం అనే జగన్నాధరథం జైత్రయాత్రను అడ్డగించాలని పెట్టుబడిదారులు యత్నిస్తే, ఆరథచక్రాలక్రిందపడి వారు పూర్తిగా నాశనమైపోతారనీ రాజ్యసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ పట్టాభిరామన్ నేడు హెచ్చరించారు.

రాష్ట్రపతి ప్రసంగానికి అభినందన తీర్మానం తెచ్చే తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ టి. ఎస్. పట్టాభిరామన్ మాట్లాడుతూ ఆహారధాన్యాల ధరల పెరుగుదలకు కారణం పంపక పద్ధతిలోగల లోపమేనని చెప్పాడు. ఈ లోపాన్ని సరిదిద్దటానికి ప్రభుత్వం సాహసంతో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మున్నూట అరవైమైళ్ళదూరంలా సరసమైన ధరలకు ఆహారపదార్థాలు ప్రజలకు అందించే భాధ్యతను ప్రభుత్వం స్వీకరించాలని శ్రీ పట్టాభిరామన్ సూచించారు.

భూకమతాలపై పరిమితులు విధించటం అత్యవసరం. జమీందార్లను, జాగీర్లను రద్దుచేసినప్పుడు లేని అగ్గిపోలు భూస్వామ్యాన్ని రద్దు చేయాలన్నప్పుడు ఎందుకు బయలుదేరుతున్నదని ఆయన ప్రశ్నించారు. పెద్దపెద్ద భూస్వాములుండటం జమీందారీ, జాగీర్దారీ యుగానికి సంబంధించిన అవశేషమని ఆయన అన్నారు.

ప్రణాళికను విఫలం చేయటానికి పెట్టుబడిదారులు వ్యాపారులు పన్నిన్న తీవ్ర ప్రయత్నాల ప్రస్తావించి, ఆయన ఇలా అన్నారు:

గత కొలది నెలల్లోను ప్రణాళికలపైన, ప్రభుత్వంపైన దాడిచేసే సాహిత్యంతో దేశంలోని పెట్టుబడిదారవర్గము, వాణిజ్యవర్గాలూ పార్లమెంటు సభ్యులను ముంచెత్తుతున్నాయి. ఈ దాడి ప్రభుత్వ విధానాలను వమ్ముచేయటానికి ఆరంభించిన దాడి. ఈ సందర్భంలో పెట్టుబడిదారీ వర్గానికి సేవకా హెచ్చరిక చేయదల్చుకొన్నాను. సోషలిజం అనే జగన్నాధ రథచక్రాల కిందపడి మీరు నామరూపాలు లేకుండా నాశనమై పోతారు. అందుకని ఆ జగన్నాధరథాన్ని ఆపటానికి ప్రయత్నించకండి" అని శ్రీ పట్టాభిరామన్ హెచ్చరించారు.

తీర్మానాన్ని శ్రీమతి సావిత్రి దేవినిగమ్ బలపర్చారు. ప్రజాతంత్ర సోషలిజమ్ భారతప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి తన ప్రసంగంలో స్పష్టంగా పేర్కొనటం ముదావహమని ఆమె అన్నారు.

మత్తయ్ వ్యవహారంపై దీర్ఘచర్చ సంభవం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఇటీవలదాకా ప్రధానమంత్రి అంతరంగిక కార్యదర్శిగా పనిచేసిన శ్రీ మత్తయ్ 1957 లో రు 48 వేల ఇన్సూరెన్సు ప్రీమియమ్ చెల్లించారన్న విషయాన్ని రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు డాక్టర్ జెడ్. ఎ. అహ్మద్ బయటపెట్టగా, ప్రధాని నెహ్రూ దానిని గురించి దర్యాప్తు జరిపిస్తానని చెప్పారు. అసలు శ్రీ మత్తయ్ రెండు మూడులక్షల రూపాయల ఆస్తి ఎలా సంపాదించగలిగారు అని ఢిల్లీలోని రాజకీయవర్గాలవారు ప్రశ్నిస్తున్నారని పి.పి.ఐ. విలేఖరి తెలుపుతున్నాడు.

మత్తయ్ వ్యవహారంపై ఈ పార్లమెంటు సమావేశంలో యింకా చర్చ్ జరగని అవకాశం గోచరిస్తున్నదీ.

"బరల్డ్ కమ్యూనిస్టు రివ్యూ" పత్రికలో యూడిన్ వ్రాసినవ్యాసం ఈవేళ రాజ్యసభలో కూడా ప్రస్తావనకు వచ్చింది.

ఈ వ్యాసం విషయంలో భారత ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకోబోదని శ్రీ నెహ్రూ రాజ్యసభలో తెలిపారు.

ఆహారధాన్యాల కొరతకు ఆందోళన తెలుపుతూ ఈవేళ కలకత్తాలో బెంగాల్ శాసనసభా భవనం ప్రాంతంలో వేయిమంది స్త్రీలు, పురుషులు ప్రదర్శనం చేశారు. ఆహారధాన్యాలు ప్రజలకు తగినంతగా అందే సదుపాయాలను ప్రభుత్వం కల్పించాలని వీరు డిమాండు చేశారు.

రాజ్యసభలో మత్తయ్ వ్యవహారం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

రాజ్యసభలో మత్తయి వ్యవహారంపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా ఒక "పాయింట్ ఆఫ్ ఆర్డరు" లేవదీశారు. వాయు, ఈవిధంగా ప్రశ్నించారు:

ఈ వార్తలో తొలిభాగం నిన్ననే ఇచ్చాము. మిగతాది నేడు ఇస్తున్నాము —సం.)

"మత్తయ్ రాజీనామా లేఖలోని అంతరార్థాన్ని స్థూలంగానైనా పరిశీలించిన పిమ్మటనేకదా ప్రధానమంత్రి ఆ లేఖ ప్రచురణకు అనుమతించారా? ఈ విషయాన్ని సభానాయకుడు, దేశ ప్రధాని, ప్రముఖవ్యక్తి అయిన శ్రీ నెహ్రూ వివరించాలి."

శ్రీ నెహ్రూ: సభ్యుడేమో చాలా చాలా విషయాలు ప్రస్తావించినందున, అసలు ఆయన వేసిన ప్రశ్న ఏమిటో మరచిపోయాను. (సభలో నవ్వు)

శ్రీ భూపేష్: మత్తయ్ రాజీనామా లేఖలో అనేక ఆరోపణలు, దూషణలు వున్నాయి. అంతేకాదు; కొంతమంది వ్యక్తులను ఆదుకొని, రక్షించే బాధ్యత ప్రధానమంత్రిపై పడుతుంటుందని కూడా ఆలేఖలో పేర్కొన్నారు. ఇలాంటిలేఖను ప్రభుత్వానికిచెందిన ఒక విభాగం ద్వారా ప్రచురించేందుకు అనుమతించేముందు ఆ రాజీనామాలేఖలోని అంశాల లోతుపాతులను ప్రధానమంత్రి ఆలోచించారా? ఆలోచించే ఆ లేఖ ప్రచురణకు అనుమతించారా? ఇదే నా ప్రశ్న.

నెహ్రూ. లోతుపాతులను ఆలోచించేవ్రంచే ఆ లేఖ ప్రచురణకు అనుమతించే వాడినే కాదు (సభలో నవ్వు).

శ్రీ భూపేష్: "తన మనస్సు సరిగా లేనప్పుడు ఈ లేఖ ప్రచురణకు అనుమతించడం జరిగిందని శ్రీ నెహ్రూ అన్నారు. మనస్సు సరిగా లేని సందర్భాలు యిక ముందు చాలా తక్కువగా వుండగలవని ప్రధాన మంత్రి హామీ యిన్వగలరా?"

అధ్యక్షులు: ఆడ్డర్, ఆడ్డర్. (శ్రీ వి. కె. ధగే: 1945 లో శ్రీ మత్తయ్ శ్రీ నెహ్రూ వద్ద ఉద్యోగానికి కుదిరినప్పుడు, పూర్వరంగం తినకు తెలుసునని శ్రీ నెహ్రూ అంటున్నారు. పూర్వరంగం అంటే ఏమిటి?

శ్రీ నెహ్రూ: మత్తయ్ ఆర్థిక స్థితి గతులు.

శ్రీ ధగే: ప్రైవేట్గుగా శ్రీ మత్తయ్‌కి వచ్చే జీతం నెలకు 150 లేక 300 వుంటుంది.

శ్రీ నెహ్రూ: నాకు తెలిసినంత వరకు మత్తయ్ అంతకన్నా హెచ్చు మొత్తమే అమెరికన్ల నుంచి సంపాదిస్తున్నారు. అమెరికా సైనికబలాల ఉద్యోగిగా ఆయన పనిచేశారు. అమెరికన్లు ముఖ్యంగా యుద్ధ కాలంలోజీతాలు చాలా ఎక్కువగా యిస్తుంటారు.

శ్రీ ధగే: అప్పట్లో శ్రీ మత్తయ్‌కు గల ఆస్తిపాస్తులు గణనీయమైనవని శ్రీ నెహ్రూ అన్నారు. ఆ ఆస్తిపాస్తుల మొత్తమెంతో చెప్పగలరా?

శ్రీ నెహ్రూ: దానికి సంబంధించిన లెక్కలు నా వద్ద వున్నాయి. జ్ఞాపకాన్ని ఆధారం చేసుకొని ఆ లెక్కలను చెప్పలేను. మొత్తంమీద రెండు మూడు లక్షల రూపాయలు వివిధకంపెనీల వాటాలరూపంలో వుండని గుర్తు.

శ్రీ ధగే: తన యింట్లోనే వుండమని తాను శ్రీ మత్తయ్‌ని ఆహ్వానించినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు. శ్రీ మత్తయ్, ఆస్తిపాస్తుల లున్నప్పుడు శ్రీ నెహ్రూ ఆతిథ్యమివ్వవలసిన అగత్యమేమిటో?

శ్రీ నెహ్రూ: ఆతిథ్యం ప్రస్తావే లేదు. పని సౌలభ్యంవృష్ట్యామాత్రమే ఆయనను మా యింట్లోనే వుండి పొమ్మన్నాను.

శ్రీ జస్వంత్ సింగ్: శ్రీ మత్తయ్ ఆస్తి వంశపారంపర్యంగా సంక్రమించిందా? లేక అమెరికన్లనుంచో, లేక ఇతరులనుంచో సంపాదించిందా?

డాక్టర్ రాధాకృష్ణ: ఆ వివరాలన్నీ ప్రధానమంత్రికి ఎలా తెలుస్తాయి?

ప్రపంచంలోకెల్లా పెద్దబ్లాస్ట్ ఫర్నేస్‌లు సోవియట్‌లో తయారీ

మాస్కో, ఫిబ్రవరి 10

ప్రపంచంలో కెల్లా పెద్దబ్లాస్ట్ ఫర్నేస్ (ఇనుము బట్టీల నిర్మాణానికి సోవియట్‌లో సాంకేతిక నిపుణులు పూనుకున్నారు. మామూలుగా అయే ఖర్చుకన్నా అయిను శాతం తక్కువ ఖర్చుతో వీటిలో ఇనుము తయారవుతుందని 'టాస్' వార్తాసంస్థ తెలిపింది.

ఈ ఫర్నేస్‌లలో కొన్ని 2615 ఘనపు గజాల కొలతలుకలవి వుంటాయి. ఒకటి 2985 ఘనపుగజాలది ఉంటుంది.

అంచే, ఇప్పుడు అమెరికాలోవున్న ఫర్నేస్ అన్నింటిలోకీ పెద్దదానిలో కన్నా వీటిలో 614 ఘనపు గజాల లోహం ఎక్కువగా కిపుగుతుందన్న మాట.

ప్రపంచంలోనిఅణగారివున్న ఆస్తుల పోరాటం అహింసాత్మకంగా వుండాలని అమెరికన్ నీగ్రో నాయకులాకరు ఢిల్లీలో అన్నారు.

డెమోక్రటిక్ పార్టీనిర్మాణంపై సారధ్యసంఘం చర్చలు

విజయవాడ, ఫిబ్రవరి 11

నేడిక్కడ ప్రజాస్వామ్య కార్యకర్తల సారధ్య సంఘం సమావేశమై తమ విధాన ప్రకటనపై చర్చలు జరిపారు.

ప్రజాస్వామిక కార్యకర్తల సదస్సులో పాల్గొనేందుకు డాక్టరు చెన్నారెడ్డిగారు హైద్రాబాద్‌నుండి నేటి మధ్యాహ్నం విజయవాడ చేరుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ డెమోక్రాటిక్ వర్కర్స్ కన్వెన్షన్ స్టీరింగు కమిటీ వారు విజయవాడలో రెండురోజుల నుండి సమావేశమై కొత్తపార్టీ పేరును, విధాన ప్రకటనను, ముసాయిదా తీర్మానాలను తయారు చేశారు.

శాసన మండలి, శాసనసభల బడ్జెటు సమావేశాలు ఫిబ్రవరి 16 నుండి ప్రారంభమవుతున్నాయి కనుక ఉభయ సభలలోను పార్టీకి కట్టుబడిన సభ్యులు 16 వ తేదీనుండి డెమోక్రాటిక్ పార్టీ పేరుతో ప్రతిపక్ష స్థానాలలో కూర్చోవాలని వీరు నిర్ణయించుకున్నారు. కన్వెన్షన్ పూర్తి అయిన వెంటనే డాక్టర్ చెన్నారెడ్డిగారు తమ పార్టీకి చెందిన శాసనమండలి సభ్యులు శాసన సభ్యుల జాబితాలను శాసన సభాధ్యక్షునికి శాసనమండలి అధ్యక్షునికి అందజేసి వారికి ప్రతిపక్ష స్థానాలలో ప్రత్యేక సీట్లను కేటాయించవలసిందిగా కోరతారు. శాసనమండలి అధ్యక్షుడినికి, శాసనసభ అధ్యక్షునికి సభ్యుల సంతకాలతో అందజేయవలసిన నిర్ణీత పత్రాలను స్టీరింగు కమిటీ వారు తయారుచేసివుంచారు.

పార్టీ నిర్మాణం

డెమోక్రాటిక్ పార్టీ శాఖల ఎన్నికలు అన్ని స్థాయిలలోను పూర్తిచేయడానికి ఒక సంవత్సరం పట్టకచ్చు కనుక అప్పటివరకు ప్రస్తుతంవున్న స్టీరింగు కమిటీవారికే అడ్‌హాక్ కార్యకర్తలుగా వ్యవహరించడానికీ, పార్టీలోకి కొత్త వారిని కోఆప్ట్ చేసుకోడానికీ అధికారాలు యివ్వాలని స్టీరింగు కమిటీవారు పార్టీ నిర్మాణాన్ని గూర్చి చేసిన తీర్మానంలో కోరారు. పార్టీ నిర్మాణానికి సంబంధించిన అన్ని కార్యకలాపాలను చూడటానికి పార్టీ నిబంధనావళి ముసాయిదా తయారుచేయడానికి స్టీరింగు కమిటీకి అధికారాలిస్తారు.

డాక్టర్ చెన్నారెడ్డిగారు శాసన సభలలో పార్టీ నాయకులుగా వ్యవహరిస్తారు. డెమోక్రాటిక్ పార్టీ బలం ఉభయసభలలోను కలిపి ప్రస్తుతం 41 వరకు ఉండవచ్చు.

డాక్టరు చెన్నారెడ్డి ప్రకటన

డాక్టర్ చెన్నారెడ్డిగారు పత్రికల వారితో మాట్లాడుతూ కొత్త పార్టీలో చేరకుండా వుండేందుకుగాను శాసన సభ్యులపైన సంజీవరెడ్డివర్గంవారు తాము ప్రయోగించ గలిగిన వత్తిడి వంతటినీ ప్రయోగిస్తున్నారన్నారు. కొత్తకొత్త ఆశలు చూపి కూడకట్టుకోడానికి వారి శక్తియుక్తులన్నిటినీ ప్రయోగిస్తున్నారన్నారు. ఇందుకుగాను మంత్రులు హడావిడిగా తిరుగుతూ వ్యక్తిగతంగా శాసనసభ్యుల్ని కలుసుకోడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

మంత్రివర్గంలో వున్నవారికి యిది జీవన్మరణ సమస్య. మాకుమాత్రం యిది ఒకనూతన పక్షాన్ని స్థాపించే సమస్యమాత్రమే"నని డాక్టర్ చెన్నారెడ్డిగారన్నారు. "మేము ఆరిలో నిరాడంబరంగా కొద్దిమందితోనే పార్టీని ప్రారంభించవచ్చు. కాని కాలక్రమేణా మాకు బలం చేకూరినకొద్దీ మా బలాన్ని యిత్తరులు తెలుసుకోగలుగుతారని" అన్నారు.

ప్రధాని నెహ్రూకు సంజీవరెడ్డి మంత్రివర్గంపై పంపిన ఫిర్యాదులశ్రేణిలో వున్న సంతకంచెట్టిన 41 మంది శాసన సభ్యులు తమ పక్షానే వుండగలరని డాక్టర్ రెడ్డిగారు చెప్పారు. వీరిలో 18 గురు తెలంగాణాకు, 28 మంది ఆంధ్రపాంతానికి చెందినవారున్నారు. వీరిలో 4 గురు ప్రజాపార్టీ సభ్యులు కూడ చేరివున్నారన్నడాక్టర్ రెడ్డిగారు తెలిపారు. ప్రజాపార్టీవారు కూడ కాంగ్రెసునుండి విడిపోవాలని అనుకుంటున్నారు కనుక వారుకూడ ప్రతిపక్ష స్థానాలను స్వీకరించగలరని అన్నారు.

1957 జనరల్ ఎన్నికల అనంతరం శాసనసభ కాంగ్రెసుపార్టీలో వున్న రెండువందలమంది శాసనసభ్యులలోను సుమారు 90 మంది సంజీవరెడ్డిమునుపాను వ్యతిరేకించిన వారేనని, వారిలో కొంతమంది కాంగ్రెసునుండి విడిపోవడానికి యిష్టం లేకపోయినా తిరుగుబాటు దార్లపట్ల సానుభూతికలిగి వున్నారనీ డాక్టర్ చెన్నారెడ్డిగారు తెలియజేశారు. కొంతమంది సంజీవరెడ్డిగ్రూపువారి విముఖులుగా వుండికూడ వ్యక్తిగత కారణాలు, సంబంధాలవల్ల తక్షణమే కాంగ్రెసునుండి వైదొలగడానికి యిష్టపడనివారున్నారని చెన్నారెడ్డిగారు చెప్పారు. ఇటువంటి అనిశ్చిత స్థితిలో వున్న వారి సంఖ్య సుమారు 20 వరకు వుండవచ్చని రెడ్డిగారు అంచనావేశారు. డెమోక్రాటిక్ పార్టీలో తక్షణమే చేరే ఉభయసభల సభ్యుల బలం తక్కువగా వున్నప్పటికీ, దాని బలం క్రమేణా పెరగవచ్చని ఆశాభావం వెలిబుచ్చారు. ప్రజాపార్టీ, సోషలిస్టుపార్టీలతో సన్నిహిత సంబంధాలు పెంచుకోడానికి సంప్రదింపులు జరుగుతున్నాయి.

'కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యం'

స్టీరింగు కమిటీ కొత్తపార్టీ విధానాన్ని తయారుచేసింది. దాని కన్వెన్షన్‌లో ఆమోదానికి పెడతారు. కొత్తపార్టీ విధానం "కాంగ్రెసు కంటె అతివాదంగా వుండగలదని" అన్నారు. ఇతరపార్టీల కార్యక్రమాలను విధానాలను గుడ్డిగా అనుకరించడంజరగదుకాని కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీల నాయకులు వెలిబుచ్చిన అభిప్రాయాలను స్టీరింగు కమిటీ పరిశీలించిందనీ, తమపార్టీ కార్యవిధానం వామపక్షాల విధానాలవైపే మొగ్గుగా వుంటుందని డాక్టర్ రెడ్డిగారు తెలియజేశారు.

కిసాన్ మజ్దూర్ ప్రజారాజ్యస్థాపన డెమోక్రటిక్ పార్టీ లక్ష్యంగా ప్రకటించారు. సాంఘిక ఆర్థిక అసమానతలను సాధ్యమైనంతవరకు తగ్గించి, అన్ని రకాల దోపిడీ విధానాలను నిర్మూలించి అత్యంత సౌఖ్యమూ, శాంతీ విలసిల్లే వర్గరహిత, వర్ణరహిత సమాజ స్థాపన తమ లక్ష్యమని విధానప్రకటనలో వివరించారు.

భూ సంస్కరణలనుగూర్చి విధాన ప్రకటనలో యీవిధంగా పేర్కొన్నారు: "భూసంస్కరణల నమలు జరపటం యిప్పటికి చాల ఆలస్యమైంది. వ్యవసాయ పరకుల ఉత్పత్తి దెబ్బతింటున్నది. ఇక జాప్యం క్షంతవ్యంకాదు. భూమికి కర్షక పరిమితిని యేర్పరచాలనే సూత్రం ఆమోదించారుకనుక, అన్ని రకాల ఆదాయాలకు! ఒక పరిమితిని, కనిష్ట, గరిష్ట ఆదాయాల నిష్పత్తి 1:10 వుండేవిధంగా నిర్ణయించాలి. మూడవ ప్రణాళికాంతానికి వ్యవసాయేతర ఆదాయాల నైనకూడ పరిమితి విధించడం అతి ముఖ్యమైనవిషయం.

ధరలు - వేతనాలు

ఆహారధాన్యాల ధరలు ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకరంగానూ, గిట్టుబాటుగానూ వుండేవిధంగా నిర్ణయించాలి. పారిశ్రామిక కార్మికుల కు చెల్లించుతున్న వేతనాలలో సుమారుగా సరిగా గిట్టిన వేతనాలను, వ్యవసాయ కార్మికులకు సంతృప్తికరమైన వేతనాలను క్రైతు చెల్లించగలిగే విధంగా వ్యవసాయ ధరకుల ధరలుండాలని డెమోక్రాటిక్ పార్టీ విధాన ప్రకటనలో పేర్కొన్నారు.

మద్యపాన నిషేధం అమలు జరుగుతున్న విధానం లోపభూయిష్టంగా వుంది కనుక రామమూర్తి కమిటీ సిఫారసులను వెంటనే అమలు జరపడం అవసరమని కోరారు.

యస్. యస్. యల్. సి. వరకు ఉచితవిద్య గరపాలనీ, యస్. జి. వో. లకు సంతృప్తికరమైన వేతనాల నిర్ణయానికి సూతనకమిటీని నియమించాలనీ కోరారు.

కాంతిభద్రతలు ప్రస్తుత గ్రూపు పరిపాలనలో కరువై పోతున్నాయి. కనుక ఆశ్రిత పక్షపాతానికి అవినీతికి తావు లేకుండాచేసి అందరికీ సమానంగా న్యాయం చేకూర్చేందుకుగాను న్యాయ పరిపాలనావిభాగాలలోసత్వరమే తీవ్రమైన సంస్కరణలు తేవాలని విధానప్రకటనలో కోరారు.

సహకార వ్యవసాయము, సహకార సంఘాలు, కుటీరపరిశ్రమలు, మహిళా, యువజన, విద్యార్థిరంగాలపై కూడా కార్యవిధానాన్ని ప్రకటించారు.

సోషలిస్టునాయకుని సందేశం

సదస్యులకు సోషలిస్టుపార్టీ నాయకులైన శ్రీయుతులు పి. వి. జి. రాజు, బి. యస్. మహాదేవసింగ్, ఉత్తర ప్రదేశ్ ఐక్యప్రజాపక్ష నాయకులు శ్రీకృష్ణదత్తపాలీవాల్‌గారు సందేశాలు పంపారు.

పి. వి. జి. రాజుగారు పంపిన సందేశంలో యిలా వుంది: సదస్యులకు హృదయపూర్వకాభివందనాలు. ఇప్పటివరకు వచ్చిన సదస్యకాశాలను-ప్రజాతంత్రపక్షాలు పోగొట్టుకున్నాయి. ప్రజాతంత్ర పక్షాలపైనే నేడు గురుతరభాధ్యత వున్నది. భవిష్యత్తులో మన ఆలోచన విస్తృతంగాను, కార్యాచరణ దృఢంగానూ వుండాలి. అప్పుడే ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా చూరగొనడం సాధ్యం.

ఇప్పటివరకూవున్న విద్వేషభావాలకు ఎంతవరకుదూరంగావుంటూ, సోషలిజము, ప్రజాతంత్ర లక్ష్యాలవైపు ఎంత వరకు పురోగమించగలిగితే అంతమేరకు మీ సదస్సు సఫలీకృతమైనట్లు. ఎంచవచ్చు.

ప్రజాతంత్ర ప్రతిపక్షానికి మిమ్ములను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ప్రజల మేలు ఆంధ్రుల గౌరవప్రపత్తుల రక్షణ మీ కన్వెన్షన్ ఆశయాలుగా వుండగలవని ఆశిస్తున్నాను.

ఆచార్య రంగాగారు హాజరు కాలేదు

విజయవాడ, ఫిబ్రవరి 12

విజయవాడలో జరుగుతున్న 'డెమోక్రాటిక్ వర్కర్స్' కన్వెన్షన్‌కు ఆచార్య రంగాగారు హాజరు కాలేదు.

సహకార వ్యవసాయం: మహాత్మాగాంధీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

సహకార వ్యవసాయ పద్ధతి ఆవశ్యకతను గురించి 1942 ఫిబ్రవరి 16 వ తేదీ "హరిజన" పత్రికలో మహాత్మాగాంధీ వ్రాశాడించారని ప్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ నేడిక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ చెప్పారు.

'హరిజన' పత్రికలో గాంధీజీ ఇలా వ్రాశారు:

"సహకార వ్యవసాయపద్ధతిని మనం చేపట్టకపోతే, వ్యవసాయం ప్రయోజనాలను మనం పొందలేము. ఒక గ్రామంలోని భూమిని ఖండాలు, ఖండాలుగా 100 కుటుంబాలవారు పంచుకోవటంకన్నా, వారంతా కలసి ఆ భూమిని ఉమ్మడిగా సాగుచేయటం, ఫలసాయాన్ని పంచుకోటం చాలా మంచిదని వేరే చెప్పాలా?"

మహాత్మాగాంధీ సహకార వ్యవసాయ పద్ధతికి వ్యతిరేకి అని శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పిన దానిలో సత్యంలేదని శ్రీమన్నారాయణగారు అన్నారు.

అంతర్జాతీయ వ్యవహారాల్లో తటస్థ విధానం ప్రపంచ శాంతికి బాగా తోడ్పడిందని ఆస్ట్రేలియా ప్రధాని అన్నారు.

స్వతంత్ర రిపబ్లిక్‌గా సైప్రస్‌దీవి: గ్రీకు, టర్కీ-ప్రధానుల మధ్య రాజీ

జూరిక్, ఫిబ్రవరి 11

సైప్రస్‌దీవి భవిష్యత్తునుగురించి గ్రీకు, టర్కీ- ప్రధానులకు ఈవేళ ఒక రాజీ కుదిరిందని నేడు జూరిక్‌లో అధికార ప్రకటన వెలువడింది. ఈ అంగీకార పత్రంపై గ్రీకు ప్రధాని కాంస్టాంటైన్ కరమాన్లిస్, టర్కీ-ప్రధాని అద్నామ్ మెండెరిస్‌లు సంతకాలు చేశారు. ఒడంబడిక వివరాల నింకా ప్రచురించలేదు.

భారతదేశపు రికార్డు:

మొట్టమొదటసారిగా స్వస్తిక్‌వాడ భారీ ఎత్తున ఎలక్ట్రికల్ ఆపరేషన్‌తో నిమిత్తం లేకుండా ఢిల్లీ విమానాశ్రయంవద్ద 24'—10" వెడల్పు 25'—8" ఎత్తుగల రోలింగ్ షట్టర్లు నెలకొల్పి రికార్డుమాపనగరిగాడు. ఈ విజయానికి ప్రధాన మూలకారణం స్వస్తిక్‌వారి స్ప్రింగులు మరియు 2½"స్టీల్ లేతులు. స్వస్తిక్ స్ప్రింగులు ఒరిజినల్ ఫారిన్ మేక్‌స్ప్రింగ్ స్టీల్ వైరునుండి తయారుచేయబడినవి.



SWASTIK ROLLING SHUTTERS A ENGINEERING WORKS
Opp. C. Rly. Parel Station, BOMBAY 12.
Phones: 62041. Res. 81821 Grams: "SWASTIKROL"

ఆంధ్ర రాష్ట్రమునకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను.

Arvind
QUALITY FABRICS

షర్టింగులు
పాప్లిన్లు
కోటింగులు &
వివిధ-రంగుల
-ప్రింటింగులు

'SANFORIZED' REGISTERED TRADE MARK OF CLUETT PEABODY & CO. INC. U.S.A.

6 వ
అఖిల భారత చేనేత వారోత్సవాలు
6.2.1959 నుండి 15.2.59 వరకు
శ్రమైక జీవనమే సౌందర్యము
ఈ వారోత్సవ సమయాన ప్రత్యేక తగ్గింపు రేట్లు

చూడండి!
మాచే తయారు చేయబడిన
హైకో ఫాబ్రిక్సు
ప్రశంసనీయమైన చేనేత వస్త్రాలు
ఈ క్రింది మా సేల్సు ఎంపోరియములను దర్శించండి
సుల్తాన్ బజార్. నారాయణగుడ. పికెంద్రాబాదు మరియు ఆంధ్ర ప్రదేశ్ అంతటనున్న మా బ్రాంచీలు మరియు బాంబా. బొంబాయి. ఢిల్లీ. కలకత్తా.

ది హైద్రాబాద్ హాండ్‌లూమ్ వీవర్సు సెంట్రల్ కో-ఆపరేటివ్ ఎసోసియేషన్ లిమిటెడ్,
నారాయణగుడ, హైద్రాబాద్ (దక్కన్)
టెలిఫోన్ నెం: 3017 టెలిగ్రామ్స్: WEAVERS

ముక్కోటి అంధ్రులు
ముచ్చటపడి చూస్తున్న
ఉత్తమ పౌరాణిక
తెలుగు చిత్రం.

3 వవారం

వెంకటేశ్వర ప్రొడక్షన్స్ వారి
సతీసుకన్య
కళాకృతుల: చంద్రమోహన్
మాటలు, పాటలు, రామచంద్ * సంగీతం, ఘంటసాల.
దెగిరివ్ దర్శకత్వం: శ్రీకృష్ణా పిక్చర్స్, బాబు
FLOODLIGHT

సంపాదకవర్గం: కొడూరు వానుమంతరావు, (అధ్యక్షులు) కాట్రగడ్డ కాజగోపాలరావు, పీటుకూరు విలరామమూర్తి విశాలాంధ్ర విద్యాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కాట్రగడ్డ కాజగోపాలరావు, పద్మశ్రీ ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ

విళంబినామ సంవత్సర
చాంద్రమాన మాఘమాసం
శుద్ధ షష్ఠి పూర్తి
అశ్వని పూర్తి